
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక



వంటవారు కావలెను

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయుచున్న టిఫెన్ మరియు మినిమీల్స్ హోటల్ నందు పని చేసేందుకు అనుభవం కలిగిన వంట వారు కావలెను. కుటుంబంతో వచ్చి పని చేయవలెను. వసతి, భోజనం ఉచితం.


Contact : 9966665060

సంపుటి : 1 సంచిక : 241 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 13 జూలై 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 241 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 13 july 2024 PAGES : 8 PRICE : 5/-

# రోడ్ల మరమ్మతులు తక్షణమే చేపట్టండి

- రోడ్లపై గుంతలు పూడ్చేందుకు రూ. 300 కోట్లు తక్షణం అవసరం
- సీఎం చంద్రబాబుకు వివరించిన ఆర్అండ్‌బీ అధికారులు
- గత ప్రభుత్వ తీరుతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు
- వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశం
- రోడ్లు, భవనాల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఇప్పటికిప్పుడు మరమ్మతులు చేయాల్సిన రోడ్లు 2,936 కి.మీ ఉన్నాయన్న అధికారులు
- వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలన్న సీఎం చంద్రబాబు



**అమరావతి**

ఏపీలో రోడ్ల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. అవసరమైన చోట తక్షణమే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సీఎం చంద్రబాబు నేడు రోడ్లు, భవనాల శాఖపై సమీక్ష చేపట్టారు. రోడ్లపై గుంతలు పూడ్చేందుకు రూ.300 కోట్లు కావాలని అధికారులు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా 4,151 కిలోమీటర్ల మేర రోడ్లపై గుంతల సమస్య ఉందని వివరించారు. ఇప్పటికిప్పుడు మరమ్మతులు చేయాల్సిన రోడ్లు 2,936 కిలోమీటర్ల మేర ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితిపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. గత ప్రభుత్వం రోడ్ల స్థితిగతులను పట్టించుకోలేదని, దీంతో వాహనదారులు, ప్రజలు ఐదేళ్ల పాటు నరకం చూశారని సీఎం అన్నారు. ఈ పరిస్థితిని మార్చే పనులు మొదలు కావాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రోడ్ల దుస్థితి, నిధుల అవసరం, ప్రస్తుతం ఉన్న సమస్యలపై సీఎంకు అధికారులు వివరించారు. నాడు రోడ్ల మరమ్మతులపై - మిగతా3లో



# తీర ప్రాంత సమస్యలపై ప్రత్యేక దృష్టి

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- తీర ప్రాంత నిర్వహణపై ఎన్సీసీఆర్ రూపొందించిన ప్రణాళిక విడుదల
- తీర ప్రాంత నిర్వహణకు ఎన్సీసీఆర్, ఏపీసీజడ్ఎంఏల మధ్య అవగాహన ఒప్పందం
- రాష్ట్రానికి 973 కి.మీ.కిపైగా ఉన్న సుదీర్ఘ సముద్ర తీరం ఒక వరం...
- తీర ప్రాంత సంరక్షణ, నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం
- రాష్ట్రంలో సముద్రపు కోత ఆందోళన కలిగిస్తోంది

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంత కోత ప్రమాద నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. తీర ప్రాంత నిర్వహణపై ఎన్సీసీఆర్ రూపొందించిన ప్రణాళికను విడుదల చేశారు. తీర ప్రాంత నిర్వహణకు ఎన్సీసీఆర్, ఏపీసీజడ్ఎంఏల మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు. - మిగతా3లో

## నేను సీఎం కావడం కొందరికి ఇష్టం లేదు

- మా ప్రభుత్వంలోనూ తప్పులు జరిగాయి..
- అధ్వానంగా మారిన ముడా
- అవినీతిపై దర్యాప్తు చేపట్టిన ఐఏఎస్ అధికారులు



## స్మృతి ఇరానీని ఎవరూ దూషించవద్దు

- సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైన స్మృతి ఇరానీ
- గెలుపోటములు జీవితంలో భాగమన్న రాహుల్ గాంధీ
- ఇతరులను దూషించడం బలం కాదు... బలహీనత అని వ్యాఖ్యలు



# వైఎస్సార్‌కు.. వైసీపీకి సంబంధం లేదు

- బీజేపీకి వైసీపీ తోక పార్టీ
- రాజశేఖర్ రెడ్డికి వైసీపీ జగన్‌కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం
- వైసీపీ పార్టీ బీజేపీకి తొత్తులుగా పని చేశారు
- కూటమి కలిపి చేసిన వాగ్దానాలు ఎన్నో ఉన్నాయి
- తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన రెండో రోజే మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం హామీ నెరవేర్చారు
- చంద్రబాబు ప్రభుత్వానికి ఎందుకు ఇంత సమయం పడుతుంది
- రాత్రి పడిన గుంతలోనే పగటిపూట కూడా పడతారా అనేది టీడీపీ నేతలు ఆలోచించుకోవాలి: షర్మిల
- నాడు వైస్సార్ వందల కోట్లు ఇచ్చి స్టీల్ ప్లాంట్ ను ఆదుకున్నారని వెల్లడి
- ఆ తర్వాత వచ్చిన సీఎంలు పట్టించుకోలేదని ఆరోపణ
- మోదీని టీడీపీ నేతలు మళ్లీ నమ్ముతున్నారని విమర్శలు



**విజయవాడ**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి మరో సారి టార్గెట్ చేశారు. అన్న జగన్‌పై షర్మిల సెటైర్ల వర్షం కురిపించారు. వైసీపీ అంటే యువజన శ్రామిక రైతు పార్టీ మాత్రమే అని... రాజశేఖర్ రెడ్డికి వైసీపీ జగన్‌కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వైసీపీ పార్టీ బీజేపీకి తొత్తులుగా పని చేశారని విమర్శించారు. బీజేపీకి వైసీపీ తోక పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి రోజున జగన్ ఏమి చేశారని ప్రశ్నించారు. ఇడుపులపాయలో కూడా ఐదు నిముషాలు మాత్రమే ఉన్నారన్నారు. సొంత తండ్రికి జయంతి సభ - మిగతా3లో



## ఏపీలో చేనేత రంగం నిర్వీర్యమైపోయింది

- జగన్ సీఎం అయ్యాక ఏపీలో నేతన్నలకు మరణ శాసనం రాశారు: మంత్రి సవిత
- వైసీపీ పాలనలో ఆప్కోలో జరిగిన స్కాంలపై విచారణ జరిపిస్తామన్న సవిత
- స్వలాభం కోసం ఆప్కో చేనేత కార్మికులను నాశనం చేశారని విమర్శలు
- వైసీపీ కార్యకర్తలకే నేతన్న నేస్తం ఇచ్చారని ఆరోపణ
- దెబ్బతిన్న చేనేత కార్మికులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా
- ఆప్కో చేనేతలో అక్రమాలపై మంత్రి సవిత రియాక్షన్

# ఆగస్టు 15 నుంచి 3 పథకాలు అమలు

- మెగా డీఎస్సీ , ఉచిత ఇసుక, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు సహా పలు హామీలు నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- మరో మూడు కీలక ఎన్నికల హామీలు అమలు దిశగా అడుగులు
- పేదల ఆకలి తీర్చే అన్నక్యాంటీన్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హెల్త్ ఇన్సరెన్స్ పథకాలు అమల్లోకి తెచ్చేందుకు కసరత్తు
- ఆగస్టు 15నుంచి అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి.



**విజయవాడ**

పింఛన్లు పెంపు, మెగా డీఎస్సీ , ఉచిత ఇసుక, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు సహా పలు హామీలు నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం... మరో మూడు కీలక ఎన్నికల హామీలు అమలు దిశగా అడుగులు వేస్తోంది. పేదల ఆకలి తీర్చే అన్నక్యాంటీన్లు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హెల్త్ ఇన్సరెన్స్ పథకాలు అమల్లోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15నుంచి అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అదే రోజు నుంచి అందుబాటులోకి తీసుకురానున్నారుతెలుగుదేశం( ప్రభుత్వం హయాంలో అత్యంత ఆదరణ పొందిన అన్నక్యాంటీన్లు జగన్ మూతవేశారు. ఐదురూపాయలకే పేదల ఆకలి తీర్చే ఈ క్యాంటీన్లను మళ్లీ పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే కర్ణాటక, తెలంగాణ(లో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమైన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణసౌకర్యాన్ని సైతం మహిళలకు కల్పిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. శిథిలావస్థకు చేరిన క్యాంటీన్ - మిగతా3లో

# రోడ్ల మరమ్మతులు తక్షణమే చేపట్టండి

-మొదటిపేజీ తరువాయి

కనీస మొత్తంలో కూడా నిధులు ఖర్చు చేయలేదని సీఎంకు అధికారులు తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదన్నారు. దీంతో కాంట్రాక్టర్లు కూడా నేడు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదని అన్నారు. రాష్ట్రంలో 4,151 కిలోమీటర్ల మేర రోడ్లపై పాత్ హెూల్స్ (గుంతలు) సమస్య ఉందని అధికారులు వివరించారు. తక్షణమే మరమ్మతులు చేయాల్సిన రోడ్లు మరో 2,936 కిలోమీటర్లు మేర ఉన్నాయని సిఎంకు తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలో 7,087 కిలోమీటర్ల పరిధిలో తక్షణం పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. వీటి కోసం కనీసం రూ.300 కోట్ల నిధులు అవసరం అని తెలిపారు. పాత్ హెూల్స్ పూడ్చే పనులు వెంటనే చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అత్యంవసరంగా బాగు చేయాల్సిన రోడ్లపైనా దష్టిపెట్టాలని సీఎం సూచించారు. వెంటనే టెండర్లు పిలిచి అత్యవసర పనులు చేపట్టాలని ఆదేశించారు.ల దీనిపై స్పందించిన సీఎం చంద్రబాబు... అత్యవసర మరమ్మతుల కోసం వెంటనే టెండర్లు పిలవాలని, ఆలస్యం లేకుండా పనులు ప్రారంభించాని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో రోడ్లను నిర్లక్ష్యం చేశారని... ఈ ఐదేళ్లు ప్రజలు నరకం చూశారని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని మార్చేలా పనితీరు ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



### సాంకేతిక అంశాలపై నిపుణులతో చర్చ

రోడ్ల మరమ్మతులు, నిర్మాణంలో కొత్త, మెరుగైన సాంకేతికతను వినియోగించే విషయంపై సమీక్షలో చర్చించారు. తిరుపతి ఐఐటి, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు, ప్రభుత్వ అధికారులు, నిర్మాణ రంగ నిపుణులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. తక్కువ ఖర్చుతో, మన్నిక ఉండేలా రోడ్ల నిర్మాణానికి జరిగిన పరిశోధనల వివరాలను సమీక్షలో సీఎంకు తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో కాకుండా పలు రకాల మెటీరియల్స్ ఉపయోగించి రోడ్ల నిర్మాణం చేపడితే కలిగే ప్రయోజనాలపై చర్చించారు. నేల తీరు, ట్రాఫిక్ రద్దీ, వర్షాలను దష్టిలో పెట్టుకుని రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందన్నారు. వర్షాకాలంలో కూడా రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టే సాంకేతికపైనా నిపుణులు సాధ్యాసాధ్యాలను వివరించారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ అధికారులు, నిర్మాణ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌కు.. వైసీపీకి సంబంధం లేదు

-మొదటిపేజీ తరువాయి

ఎలా చేయాలని అడిగారు. సిద్ధం సభకు కోట్ల రూపాయలు ఖర్చు చేశారని.. కనీసం రాజశేఖర్ రెడ్డి జయంతి రోజు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఏం చేశారని నిలదీశారు. "మీరా రాజశేఖర్ రెడ్డి వారసులు" అంటూ ఘాటుగా విమర్శలు గుప్పించారు. బీజేపీ వారు లోక్‌సభ స్పీకర్ పదవికి, మణిపూర్ జరిగిన ఘటనలకు కూడా వైసీపీ వత్తాసు పలికిందన్నారు. వైసీపీపై ఉన్న కోపంతో రాజశేఖర్ రెడ్డి విగ్రహాలు కొందరు ధ్వంసం చేస్తున్నారన్నారు. వైసీపీ పార్టీకి రాజశేఖర్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని షర్మిల మరోసారి స్పష్టం చేశారు.

### చంద్రబాబు నెల పాలనపై షర్మిల కామెంట్స్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి నెల పూర్తైన సందర్భంగా ఏపీసీసీ చీఫ్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఒక నెల దాటిందని... కూటమి కలిపి చేసిన వాగ్దానాలు ఎన్నో ఉన్నాయన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన రెండో రోజే మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం హామీ నెరవేర్చారని తెలిపారు.

చంద్రబాబు ప్రభుత్వానికి ఎందుకు ఇంత సమయం పడుతుందని ప్రశ్నించారు. మహిళలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగడుతుంది కాబట్టి ఈ అంశం లేవనెత్తుతున్నామన్నారు. ఒక మహిళకి భద్రత అనేది బస్సు ప్రయాణం నుంచి ఉంటుందన్నారు. మహిళలకు పనికొచ్చే ఈ చిన్న పథకానికి ఎందుకు ఇంత సమయం పడుతుందో అర్థం కావట్లేదన్నారు. సూపర్ సిక్స్ హామీలో భాగంగా అమ్మకి వందనం పథకం ఇవ్వాలన్నారు. ఈ స్కీం లో ప్రతి తల్లికి అన్నారని.. ప్రతి బిడ్డకి ఇవ్వాలన్నారు.

చంద్రబాబు ఈ పథకంపై క్లారిటీ ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేశారు. గతంలో జగన్ కూడా హామీ ఇచ్చి మాట తప్పారని



మండిపడ్డారు. ప్రతి బిడ్డకి రూ.15వేలు ఇస్తామని తన చేత కూడా ప్రచారం చేయించారన్నారు. వైజాగ్ స్టీల్‌కు ఇంతవరకు కాప్టిమ్ మైన్ లేదన్నారు. మోదీ ఏపీకి పోలవరం, స్పెషల్ స్టేటస్ ఇస్తామని పలు హామీలు ఇచ్చారు కానీ నెరవేర్చలేదన్నారు. మోదీ అంటేనే మోసం గతంలో జగన్ సీఎంగా ఉన్నప్పుడు వైజాగ్ స్టీల్‌ను కాపాడలేకపోయారని విమర్శించారు. వైజాగ్ స్టీల్ నష్టాలలో ఉంటే ఎందుకు తగిన నిర్ణయాలు తీసుకోలేదని విమర్శించారు.ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిందని.. వైజాగ్ స్టీల్‌పై మోదీతో మాట్లాడి ప్రజలకి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలని షర్మిలా రెడ్డి హితవు పలికారు.

### రాత్రి పడిన గుంతలోనే పగటిపూట కూడా పడతారా అనేది టీడీపీ నేతలు ఆలోచించుకోవాలి

నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు వందల కోట్లు వచ్చి ఆదుకున్నారని, కానీ, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు ఎవరూ ఉక్కు పరిశ్రమను పట్టించుకోలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. మేం మోదీతో మాట్లాడతాం... ప్రైవేటీకరణ కాకుండా ఒప్పిస్తాం అని ఇప్పుడు టీడీపీ వాళ్లు మాట్లాడుతున్నారని... మరి మోదీ ఒప్పుకోకపోతే విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేస్తారా? అని షర్మిల టీడీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు. "ఏ మోదీతో మాట్లాడతారు? మోదీ మనల్ని పది సంవత్సరాలుగా మోసం చేస్తున్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా ఇస్తామని మోదీ 2014లో తిరుపతిలో మాటివ్వలేదా? ఈ పదేళ్లలో మోదీ ఒక్క వాగ్దానమైనా నిలబెట్టుకోగలిగారా?

ప్రత్యేక హెూదా, పోలవరం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, పోర్టులు, రాజధాని... ఇలా ఒక్క హామీ అయినా నిలబెట్టుకున్నారా? మరి అదే మోదీ మీద మాకు నమ్మకం ఉంది... ఆదుకుంటారు అని టీడీపీ వాళ్లు చెబుతున్నారు... రాత్రి పడిన గుంతలోనే పగటిపూట కూడా పడతారా? అనేది టీడీపీ ఆలోచించుకోవాలి. ప్రజలకు ఏం చెప్పి అధికారంలోకి వచ్చారో టీడీపీ నేతలు ఒకసారి పరిశీలన చేసుకోవాలి.

మోదీ అంటేనే మోసం. మోదీ అంటేనే వెన్నుపోటు. మోదీ పదేళ్లుగా ఏపీకి వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నారు. అలాంటి మోదీ చేతుల్లో వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను పెట్టడం దారుణం.

జగన్ గత ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి కూడా, వైజాగ్ స్టీల్ ప్లాంట్ రాజశేఖర్ రెడ్డి గారికి ఇష్టమైన ప్రాజెక్ట్ అని తెలిసి కూడా, ఆ ప్లాంట్ ను కాపాడేందుకు ఒక్క చర్య కూడా తీసుకోలేదు. స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉందని ఆయా సంఘాలు వచ్చి జగన్ ను కలిస్తే... అయ్యో, నష్టాల్లో ఉందా అని జగన్ అన్నారే తప్ప, చేసిందేమీ లేదు. ఇప్పుడు చంద్రబాబు తన వాళ్లతో గందరగోళం సృష్టించే ప్రకటనలు ఇప్పిస్తున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై చంద్రబాబు మాట్లాడాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు ఢిల్లీలో కూటమి పెద్దలందరితో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయబోవడం లేదు అని చెప్పాలి... తద్వారా ఆంధ్ర రాష్ట్ర ప్రజల్లో నమ్మకం కలిగించాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

# ఆగస్టు 15 నుంచి 3 పథకాలు అమలు

-మొదటిపేజీ తరువాయి

భవనాలను తిరిగి పునరుద్ధరిస్తున్నారు. ఇప్పటికే 183 అన్నక్యాంటీన్లు అందుబాటులోకి తెచ్చేందుకు స్థానిక పురపాల కశాఖకు అప్పగించారు. దాదాపు 20 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. మరోవైపు అన్నక్యాంటీన్లకు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇంటర్‌నెట్ పరికరాల కొనుగోలు కోసం మరో 7 కోట్ల రూపాయలు అందజేసింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్మాణ దశలో ఆగిపోయిన మరో 20 అన్నక్యాంటీన్ భవనాలు నిర్మాణాలు పూర్తి చేసేందుకు 65 కోట్ల రూపాయలు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుందిఈసారి అన్నక్యాంటీన్ల నిర్వహణలో ప్రజలను సైతం భాగస్వామ్యం చేయనున్నారు. గతంలో ప్రభుత్వం ఐదురూపాయలకే టిఫిన్, భోజనం అందించగా...ఈసారి ప్రజలను సైతం ఇందులో మమేకం చేయనున్నారు. వాస్తవానికి ఇప్పటికే చాలచోట్ల అన్నక్యాంటీన్లను తెలుగుదేశం ఆధ్వర్యంలో ప్రారంభించి నిరంతరం భోజనం అందిస్తున్నారు. దాతల సహకారంతో ఈ క్యాంటీన్లు సొంతంగా నడుపుతున్నారు. పెళ్లిరోజులు, పుట్టినరోజులు లేదా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఎవరైనా ఆరోజు ఆహారం అందించేందుకు సాయం చేస్తే వారి పేరిట భోజనాలు పెడుతున్నారు. ఇక మీదట కూడా దీన్ని కొనసాగించనున్నారు. ఎవరైనా ముందుకు వచ్చి వారు సూచించిన వారి పేరిట భోజనం పెట్టాలని కోరితే....అందుకు తగ్గ రుసుము తీసుకుని ఆ రోజు వారి పేరిట భోజనం అందించనున్నారు. అదేరోజు క్యాంటీన్ ఆవరణలో దాతల పేర్లు ప్రదర్శించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంతమందికి భోజనం పెడితే ఎంత ఖర్చు అవుతుందనే వివరాలు త్వరలోనే వెల్లడించనున్నారు. అలాగే విరాళాలు సైతం సేకరించే పనిలో ఉన్నారు. అన్నక్యాంటీన్ పేరిట ట్రస్టు ఏర్పాటు చేసి దీనిద్వారా నిధులు సమీకరించనున్నారు. ఇటు దాతల సహకారం, అటు ప్రభుత్వ నిధులతో అన్న క్యాంటీన్లు గతం కన్నా మిన్నగా నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉంది.కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన మరో కీలకహామి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం. దీన్ని సైతం ఆగస్టు 15న ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆర్టీసీకి వచ్చే నష్టాన్ని ప్రభుత్వం భర్తీ చేయనుంది.ఆధార్ కార్డు ఆధారంగా రాష్ట్రంలో ఉన్న మహిళల అందరికీ ఈ అవకాశం కల్పించేందుకు చకచకా ఏర్పాట్లు సాగిపోతున్నాయి. ఇప్పటికే కర్ణాటక(, తెలంగాణలో ఈ పథకం పనితీరును పరిశీలించిన అధికారులు అక్కడి ఇబ్బందులు, సాంకేతిక అంశాలు, నిర్వహణ భారంత తదితర అంశాలపై ఓ అవగాహనకు వచ్చారు. అక్కడి కన్నా మెరుగ్గా ఇక్కడ నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన మరో కీలక హామీని సైతం అమలు చేసేందుకు ఏపీ సర్కార్ కసరత్తు చేస్తోంది. ప్రతి కుటుంబానికి 25లక్షల ఆరోగ్య బీమాకల్పించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. కేంద్రం ఇప్పటికే ఆయూష్మాన్ భారత్ పేరిట 5 లక్షల ఇన్‌స్రెన్స్ అందిస్తుండగా...దీన్ని పది లక్షలకు పెంచనుంది. దీనికి అదనంగా 15 లక్షలు కలిపి ప్రజలకు అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. 15 లక్షలకు అవసరమైన రాష్ట్రవాటాను ప్రభుత్వం అందించనుంది.

## కేసులు... ఫిరాయింపులు

**విజయవాడ :** ఏపీలో అధికారం చేతులు మారాక? కొందరు వైసీపీ నేతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఐదేళ్లు అధికారంలో ఉండగా, చక్రం తిప్పిన నేతలు? నోటికి పని చెప్పిన నాయకులు?. ఇప్పుడు గుట్టుగా కాలం వెళ్లదీస్తున్నారు. తమ ఆచూకీ కూడా తెలియకుండా పూర్తిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. అలాంటి వారిలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు కొడాలి నాని. పౌరసరఫరాల శాఖ మాజీ మంత్రి కొడాలి నాని గత ఐదేళ్లలో ఎలాంటి సౌండ్ చేసే వారో అందరికీ తెలిసే ఉంటుంది. ఏది మంచో? ఏదో చెడో కూడా ఆలోచించకుండా ప్రత్యర్థులపై మాటలతో విరుచుకుపడి టీడీపీకి టార్గెట్ అయ్యారు కొడాలి నాని.అసెంబ్లీ, కేబినెట్ భేటీ, పబ్లిక్ మీటింగ్ ఇలా ఏదైనా సరే? వెనకా ముందు ఆలోచించకుండా? సీఎం చంద్రబాబుపై ఏకవచనంతో విరుచుకుపడిన కొడాలి నాని? ఇప్పుడు కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఒకవైపు సీఎం చంద్రబాబు, మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ ఉమ్మడిగా టార్గెట్ చేయడంతో కొడాలి పరిస్థితి ముందు నుయ్యి.. వెనక గొయ్యిలా తయారైంది. దాదాపు 20 ఏళ్లుగా గుడివాడలో నిర్మించుకున్న సామ్రాజ్యం? ఒక్క గాలివానకు కూలిపోయినట్లు? గత ఎన్నికల్లో కూటమి సునామీతో కొడాలి కోట గల్లంతైంది. దీంతో కష్టాలన్నీ కూడబలుక్కుని కొడాలిని చుట్టుముడుతున్నాయి.తొలుత వలంటీర్లు, ఆ తర్వాత బెవరేజస్ గొడౌన్ గొడవలో ఓ లీజుదారు మాజీ మంత్రి కొడాలిపై కేసులు పెట్టారు. ఈ కేసుల్లో ముందస్తు బెయిల్ తెచ్చుకున్న కొడాలిని.. ఇంకోవైపు నుంచి బియ్యం స్కాం కమ్మేస్తోందంటున్నారు. కాకినాడలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో బియ్యం స్కాంపై తనిఖీలు చేస్తున్న అధికారులు ఉచ్చు బిగిస్తుంటే? ఆ ఉచ్చులో కొడాలి కూడా ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది. ఇలా కేసులతో కుమ్మేయాలని ప్రభుత్వం చూస్తుంటే? స్థానిక ప్రజలు కూడా తిరుగుబాటు చేస్తుండటం? మాజీ మంత్రికి షాకిస్తోందంటున్నారు.ఇరవయ్యేళ్లుగా గుడివాడను అడ్డాగా చేసుకున్న కొడాలి? ఈ ఎన్నికల్లో దాదాపు 50 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇక వైసీపీ ప్రభుత్వం కూడా ఓడిపోవడంతో ఒంటరి అయ్యారు మాజీ మంత్రి కొడాలి నాని. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే? ప్రతీకారంతో రగిలిపోయిన టీడీపీ కేడర్? మాజీ మంత్రి ఇంటిపై దాడికి వెళ్లినా ఎలాంటి చప్పుడు చేయలేదు కొడాలి నాని. అంతేకాదు తన సహజ సిద్ధశైలికి భిన్నంగా నడవడం మొదలుపెట్టారు. ఎన్నికల ఫలితాలు విడుదలై నెలరోజులు అవుతున్నా? ఒకటి రెండు సార్లు మాత్రమే బయటకి వచ్చిన కొడాలి నాని? ఆ తర్వాత ఎక్కడున్నారో కూడా తెలియడం లేదు. పార్టీ కార్యకర్తలకు కూడా అందుబాటులో ఉండటం లేదని అంటున్నారు.

## తీర ప్రాంత సమస్యలపై ప్రత్యేక దృష్టి

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రానికి 973 కి.మీ.కిపైగా ఉన్న సుదీర్ఘ సముద్ర తీరం ఒక వరం... తీర ప్రాంత సంరక్షణ, నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సముద్రపు కోత ఆందోళన కలిగిస్తోంది, కోత ప్రమాదాన్ని నివారించే%శీ%దుకు ప్రత్యేక దృష్టిపెడుతున్నామని వివరించారు. ఇటీవల ఉప్పాడ తీరంలో కోతపై సమీక్షించి నిపుణులతో చర్చించామని అన్నారు. రాష్ట్రంలోని తీరం వెంబడి కోత సమస్య ఎక్కడెక్కడ ఉంది, రక్షణ చర్యల గురించి అధ్యయనం చేయాలని ఆదేశాలిచ్చామని అన్నారు. తీర ప్రాంత నిర్వహణ ప్రణాళికను డిప్యూటీ సీఎం విడుదల చేశారు. నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ (ఎన్.సి.సి.ఆర్.) నిపుణులతో ప్రణాళిక రూపొందించామని వివరించారు. ఈ ప్రణాళిక తీర ప్రాంతంలో తీర ప్రాంతాల కోత, కెరటాల శక్తి తగ్గింపుతోపాటు కోత, కెరటాల తీవ్రత నుంచి వచ్చే ప్రమాదాలను తగ్గించేందుకూ ఉపయోగపడుతుందని చెప్పారు. కొత్త ఓడ రేవులు, ఫిషింగ్ హార్బర్లు లాంటి వాటి కోసం అనువైన ప్రదేశాలు ఎంచుకోవడానికి ఈ ప్రణాళిక దోహదపడుతుందన్నారు. ఎన్.సీసీఆర్., ఆంధ్ర ప్రదేశ్ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీలు మధ్య పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఒప్పందం కుదుర్చుకున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.

## ఏపీలో చేనేత రంగం నిర్వీర్యమైపోయింది



ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత నేడు చేనేత రంగం, ఆప్కో అంశాలపై స్పందించారు. జగన్ సీఎం అయ్యాక నేతన్నలకు మరణశాసనం రాశారని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో ఆప్కోలో జరిగిన కుంభకోణాలపై విచారణ జరిపిస్తామని అన్నారు. ఆప్కో చేనేత కార్మికులను స్వలాభం కోసం నాశనం చేశారని విమర్శించారు. ఉపాధి లేక చేనేత కార్మికులు ఇతర ప్రాంతాలకు వలస పోయే పరిస్థితిని తీసుకువచ్చారని మంత్రి సవిత మండిపడ్డారు. నేతన్న నేస్తం పేరుతో వైసీపీ కార్యకర్తలకే ప్రయోజనం కలిగించారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలకే పెద్దపీట వేశారని అన్నారు. ఏపీలో చేనేత రంగం నిర్వీర్యమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం దెబ్బతిన్న చేనేత రంగాన్ని గాడినపెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందని సవిత స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక నేతన్నలకు మరణ శాసనం రాశారని విమర్శించారు. గత 5 సంవత్సరాలుగా ఆప్కో, చేనేతలో జరిగిన కుంభకోణంపై విచారణ చేపడుతామని తెలిపారు. ఆప్కో చేనేత కార్మికులను స్వలాభం కోసం నాశనం చేశారన్నారు. ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు చేనేత కార్మికులు వలస వెళ్తున్నారన్నారు. చేనేత రంగాన్ని రాష్ట్రంలో నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. జరిగిన అన్నింటిపైనా విచారణ జరిపిస్తామన్నారు. నేతన్న నేస్తం పేరుతో వైసీపీ కార్యకర్తలకు నేతన్న నేస్తం ఇచ్చారన్నారు. సబ్సిడీపై ముడిసరుకు పనిముట్లు ఇస్తున్నామన్నారు. సొసైటీలను ఏర్పాటు చేసి చేనేత కార్మికులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలకు పెద్ద పీటవేశారన్నారని వ్యాఖ్యలు చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో అర్హులైన ప్రతి చేనేత కార్మికుడిని ఆదుకుంటామని మంత్రి సవిత హామీ ఇచ్చారు. కూటమి పాలనలో చేనేత కార్మికులకు సబ్సిడీపై ముడిసరుకు, పనిముట్లు అందిస్తున్నామని వెల్లడించారు. సొసైటీలు ఏర్పాటు చేసి చేనేత కార్మికులను ఆదుకుంటామని మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్క చేనేత కార్మికుడికి లబ్ధి చేకూర్చుతామని చెప్పారు.

## కరకట్టపై కాన్వాయ్ ఆపి సామాన్యుల నుంచి వినతులు స్వీకరించిన సీఎం చంద్రబాబు

ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ ఉండవల్లి లోని నివాసం నుంచి సచివాలయానికి వెళు తుండగా, రోడ్డు పక్కన ప్రజలను చూసి తన కాన్వాయ్ ఆపారు. సామాన్య ప్రజలను కలుసుకుని, వారి సమస్యలు తెలుసుకున్నారు. వారు అందించిన విన తులను స్వీకరించి, సమస్యలను తప్పకుం డా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబు కరకట్టపై తన కోసం వేచి ఉన్న ప్రతి ఒక్కరి నుంచి వినతులను తీసుకుని హామీ ఇవ్వడంతో వారంతా సంతోషం వ్యక్తం చేశారు.

## వైసీపీ అబద్ధాలు, అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్.. మంత్రి నిమ్మల సెటైర్లు




**పశ్చిమ గోదావరి:** అబద్ధాలు, అసత్యాలకు వైఎస్సార్‌సీపీ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. యలమంచిలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, యూనిఫామ్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... మొన్న విశాఖ ఉక్కు ప్రైవేటు పరమవుతుం దన్నారని, నిన్న ఉచిత ఇసుక అమలు కాదన్నారని... ఇవి అబద్ధమని తేలిపోవడంతో వారికి ఏం చేయాలో తెలియడం లేదని ఆక్షేపించారు. నేడు తల్లికి వందనం లేదు అంటూ మరొక అబద్ధం, అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. 30 రోజుల పాలనలో అన్న మాట ప్రకారం పెన్షన్ సొమ్ము పెంపు, డీఎస్సీ, ఉచిత ఇసుక, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల హామీలను నెరవేర్చామని ఉద్ఘాటించారు. చదువుకునే అందరి పిల్లలకు అమ్మ ఒడి ఇస్తానని జగన్ రెడ్డి చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. అందరికీ తల్లికి వందనం ఇస్తామని హామీ ఇచ్చారు. రూ.15వేలు అమ్మఒడిని రూ. 14వేలు, 13వేలుకి కోతతో పాటు ఒక ఏడాది పూర్తిగా ఎగ్గొట్టిన వైసీపీకి మాట్లాడే అర్హత లేదని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## ఆదుకున్న గోదావరి...

**విజయవాడ :** ప్రకాశం బ్యారేజ్ నుంచి కృష్ణా పశ్చిమ డెల్టాకు సాగు నీటిని మంత్రులు విడుదల చేశారు. డెల్టా సాగు, తాగు అవసరాల కోసం జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నీటిని విడుదల చేశారు. గుంటూరు జిల్లా ఉండవల్లి వద్ద డెల్టా ప్రధాన రెగ్యులేటర్ వద్ద కృష్ణమ్మకు పూజలు నిర్వహించారు.డెల్టా రెగ్యులేటర్ నుంచి గేట్లు తెరిచి 500 క్యూసెక్కులను విడుదల మంత్రి నిమ్మల విడుదల చేశారు. వ్యవసాయాన్ని, రైతులను కాపాడుకోవడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. – జగన్ హయాంలో ఇరిగేషన్ శాఖను 20 ఏళ్లు వెనక్కి లాగారని ఆరోపించారు. పట్టిసీమ వట్టిసీమన్న జగన్.. రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు హయాంలో సాగునీటికి అత్యంత ప్రాధాన్య మిచ్చారని, ఒకేరోజు నాలుగు ఎత్తిపోతల పథకాలు ప్రారంభించామన్నారు. బ్యారేజ్ నుంచి తూర్పు, పశ్చిమ డెల్టాలకు నీటి విడుదల చేస్తున్నామని ప్రకటిచారు.వైసీపీ హయంలో అత్యవసరమైన తాగునీటి రంగం సైతం నిర్లక్ష్యానికి గురైందని.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్రంలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి.. సద్వినియోగం చేసుకొని ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చేందుకు కృషిచేస్తున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు అన్నారు.సమర్థవంతమైన జల వనరుల నిర్వహణ ద్వారా పెద్ద ఎత్తున సంపద సృష్టించవచ్చుని.. తద్వారా సమాజంలోని అన్ని వర్గాలూ లాభపడటమే కాకుండా ఆయా ప్రాంతాలు, రాష్ట్రం సుభిక్షమవుతుందని పేర్కొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అన్న క్యాంటీన్‌లను నిర్వీర్యం చేసిన వైసీపీ ప్రభుత్వం



## ఎమ్మెల్యే జనార్ధన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)

పేదల ఆకలిని తీర్చేందుకు ఆనాడు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ కిలో రెండు రూపాయల బియ్యాన్ని ప్రవేశపెడితే చంద్రన్న అన్నా క్యాంటీన్ ల పేరుతో ఐదు రూపాయలకే భోజనాన్ని అందించేందుకు అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేశారు. అలాంటి అన్నా క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం వచ్చాక నిరుపయోగంగా మార్చి నిర్వీర్యం చేసింది. మరలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదవి చేపట్టిన సందర్భంగా వారి హామీ మేరకు 4వ సంతకం చేసి అన్నా క్యాంటీన్ పునరుద్ధరణ చేపట్టడం జరిగింది. గత ప్రభుత్వంలో స్థానిక ఒంగోలు నగరంలో ఏర్పాటు చేసిన 4 అన్నా క్యాంటీన్ను ఏర్పాటు చేయగా వైకాపా ప్రభుత్వం వచ్చాక జగన్ రెడ్డి అన్న క్యాంటీన్ లను పూర్తిగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టాడు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రభుత్వం చేత నడిపించేంతవరకు వుండకుండా పేదల ఆకలి తీర్చేందుకు నగరంలోని 4 అన్నా క్యాంటీన్ వద్ద దామచర్ల జనార్ధన్ వారి స్వంత నిధులు, దాతల సహకారంతో పునః ప్రారంభించడం జరిగింది. దాతలు తమ వంతుగా ఆర్థిక సాయాన్ని అందిస్తూ వస్తున్నారు. దీంతో గత 26 రోజులుగా ఒంగోలు నగరంలో వున్న 4 అన్నా క్యాంటీన్‌ల వద్ద అన్నదానం నిర్విరామంగా కొనసాగుతూ చాలామంది పేదలకు జనార్ధన్ ఆకలి తీస్తున్నారు. ఈ సంధర్భంగా అన్నా క్యాంటీన్‌కు తమ సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అని ఎమ్మెల్యే జనార్ధన్ తెలిపారు. కెమిస్ట్, డ్రగస్ట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నా క్యాంటిన్‌కు రూ.50,000లు సహాయం చేశారు.

# విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 12)

విద్యుత్ సరఫరా, వినియోగదారులకు సేవలు అందించడంలో నాణ్యత ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. శుక్రవారం విద్యుత్శాఖ ఉన్నతాధికారులతో ప్రకాశం భవనంలో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని విద్యుత్ సబ్ స్టేషన్లు, వాటి సామర్థ్యం, ప్రస్తుతం విద్యుత్ లభ్యత డిమాండ్. ఫీడర్ లైన్స్, తదితర అంశాలపై ఆమె ఆరా తీశారు. గృహ వినియోగం, పరిశ్రమలు, వ్యవసాయం, ఆక్వా సాగుకు విద్యుత్ సరఫరా చేస్తున్న తీరును ఆమె అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యుత్ సంస్థలకు ఆదాయం బకాయిలు, ఎస్.సి., ఎస్.టి ఇతర బలహీన వర్గాలకు విద్యుత్ సబ్సిడీ, ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు. ప్రయోజనంపైనా కలెక్టర్ సమీక్షించారు. వివిధ విభాగాలలో సిబ్బంది వివరాలు, ఖాళీలను ఆమె అడిగి

(తరువాయి 4లో...)

# గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్ల పనుల్లో జాప్యం లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)


గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లకు జరుగుతున్న మరమ్మతు పనులను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా శుక్రవారం పరిశీలించారు. ఈ ప్రాజెక్ట్ను ఆమె పరిశీలించి ప్రస్తుత గేట్ల పరిస్థితి, ప్రాజెక్టులో నీటి నిల్వ, నీటి సరఫరా వ్యవస్థపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇక్కడ జరుగుతున్న 12 గేట్ల పనుల వివరాలను సైట్ ఇంజనీర్లు ఆమెకు వివరించారు. ఆగస్టు నెలాఖరుకు అన్ని గేట్లను పూర్తి స్థాయిలో అమర్చేలా చర్యలు తీసుకుంటున్నామని వారు చెప్పారు. ప్రస్తుతం గేట్లకు శాండ్ బ్లాస్టింగ్ చేస్తున్నట్లు కలెక్టర్‌కు వెల్లడించారు. కాగా ఈ పనులలో జాప్యం లేకుండా చూసుకోవాలని వారికి దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్ట్ క్రింద నీటి సరఫరా, భూసేకరణ అంశాలపై ఇరిగేషన్ ఎస్.ఈ నాగ





# పశువుల పైనా అక్కసేనా

## పథకాలు ఆపి..పాడినీ గాలికొదిలేశారు



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జులై 12)

వ్యవసాయంతో పాటు, పాడి పరిశ్రమపై ఆధారపడి గ్రామీణులు ఎక్కువ మంది జీవనం సాగిస్తుంటారు. పశువులను ఆదుకునేలా పోషకులను ప్రోత్సహించేలా అప్పటి టిడిపి ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేసింది. ఆర్థిక చేయూత అందించడంతో పాటు, పాల ఉత్పత్తి పెంచేందుకు తోడ్పాటు అందించింది. వైసీపీ పాలనలో ఇవన్నీ మూలకు చేరాయి. పథకాలు దూరం కావడంతో పాడి రైతులు అయిదేళ్లపాటు పశు పోషకులు పడరాని పాట్లు పడ్డారు.

**దాణాలోనూ దాపరికమే..** పశువులకు అందించే మేతలో ఖనిజ లవణాలు, విటమిన్లు తగిన మోతాదులో అవసరం. ఈ విషయాన్ని దఅష్టిలో పెట్టుకుని టీఎంఆర్ దాణాను కిలో రూ.6.50కే గతంలోని టిడిపి ప్రభుత్వం అందించింది. తవుడు, పిట్టు, నూకలు బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు వెచ్చించలేని రైతులకు ఇది ఎంతో ఉపయోగపడేది. 2023 నవంబర్ నుంచి ఈ పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం నిలిపేసింది. దీంతో రైతులు బయట కొనుగోలు చేసేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారు.

**గ్రాసం క్షేత్రాలు మాయం..** అప్పటి టిడిపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద ఊరూరా పశుగ్రాస క్షేత్రాలు పెంచింది. రైతుల నుంచి భూమిని రెండేళ్లకు కౌలుకు తీసుకుని ఎకరాకు రూ.15 వేలు, తర్వాత ఏడాది రూ.25 వేలు చొప్పున చెల్లించి మేలు రకం గడ్డి పెంచడానికి అవసరమైన నిధులు అందించింది. ఈ క్షేత్రాల ద్వారా అవసరమైన రైతులకు పాతర గడ్డిని కిలో రూపాయి నుంచి రూ.2కే అందించింది. వైసీపీ ప్రభుత్వంలో ఈ పథకానికి పాడి కట్టింది. దీంతో ఏటా వేసవిలో గ్రాసానికి ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

**ఊసే లేని మినీ గోకులాలు..** రైతులు తమ పశువులను రక్షించుకునేందుకు వీలుగా అప్పటి టిడిపి ప్రభుత్వం మినీ గోకులం షెడ్ల నిర్మాణం చేపట్టింది. ఈ పథకంలో ఒక్కో షెడ్డుకు రెండు విభాగాల్లో రూ.1.80 లక్షల వరకు ఇచ్చేవారు. జగన్ సర్కారు వాటిని రద్దు చేసింది. పైగా టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన కొన్ని షెడ్ల నిర్మాణ పనులకు సంబంధించి లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపునూ నిలిపేసింది. (తరువాయి 4లో...)

# చదువుల తల్లిని ఆదుకోరూ...!

## టెన్త్ క్లాస్‌లో జెనీఫర్ మండలం టాపర్

## నేడు దీనస్థితి

## కాలేయం మార్పిడి తప్పదంటున్న వైద్యులు

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)

ఆ పాప టెన్త్ క్లాస్‌లో మండలం టాపర్. ప్రకాశం జిల్లా, గిద్దలూరు మండలం, తాటిచర్ల గ్రామానికి చెందిన భాస్కరరావు, మహాలక్ష్మి దంపతుల ముద్దుబిడ్డ పి జెనీఫర్. భాస్కరరావు కుటుంబం వృత్తి రీత్యా ఒంగోలులో నివాసం ఉంటున్నారు. గత నెల కూతురిని కాలేజ్‌కి చేర్పించాలని ప్రయత్నాలు చేస్తున్న టైంలో ఏమైందో ఏమో ఉన్నట్టుండి జెనీఫర్ తీవ్ర అస్వస్థతకు గురైంది. ప్రస్తుతం హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రిలో వైద్యం పొందుతుంది. వైద్యులు కాలేయం మార్పిడి ఖచ్చితంగా చేయాలని చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుంది.

**సీతారావమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సాయం**

సీతారావమ్మ చారిటబుల్ ట్రస్ట్ నుంచి చిన్న సాయం చేశారు. కష్టంలో ఉన్న ఆ పాపకి మెడికల్ ఎమర్జెన్సీకి అందించటం జరిగింది. ట్రస్ట్ తరఫున ఉపాధ్యక్షుడు నూకతోటి శరత్ బాబు రూ.10 వేలు పాప బంధువులకు అందజేశారు. పాప బంగారు భవిష్యత్ కోసం దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన సహాయం చేయాలని పాప బంధువులు, తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. సహాయం చేయదల్చిన వారు పాప తండ్రికి గూగుల్ పే చేయాలని కోరారు. గూగుల్ పే నెంబర్ 8639329197 అని తెలిపారు.

# విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి



తెలుసుకున్నారు. సౌర విద్యుత్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను వారికి వివరించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ కెవిజి సత్యనారాయణ, ఈ.ఈ.లు టి.హైమావతి, పి.శ్రీనివాసులు, డి.ఈ.ఈ. కృష్ణకాంత్, ట్రాన్స్కో ఎస్.ఈ. కె.శ్రీనివాస్, డి.ఈ.ఈ. డి.శ్రీనివాస్, నెడ్క్యాప్ పి.డి. వి. కృష్ణారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పశువుల పైనా అక్కసేనా

రైతులకు ఉపయోగపడే గోకులాల షెడ్ల నిర్మాణం నిలిపివేసి పశువులకు నీడ లేకుండా చేసింది.

**బీమా పేరుతో దగా..**

రైతులు ఎలాంటి ప్రీమియం చెల్లించకుండానే పాడి పశువులకు అప్పటి టిడిపి ప్రభుత్వం బీమా పరిహారం అందజేసింది. వైసీపీ సర్కారు ఈ పథకంలో మార్పులు తెచ్చి పాడి రైతులపై ప్రీమియం భారం మోపింది. రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం చెల్లిస్తే, పశు పోషకులు 20 శాతం భరించాల్సి వచ్చేది. దీంతో పలువురు రైతులు బీమా చేయించుకోలేకపోయారు. మేలు జాతి పాడి పశువులు కొనుగోలుకు టిడిపి ప్రభుత్వ హయాంలో రాయితీపై బ్యాంకర్ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేశారు. హరియాణా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి మేలైన ముర్రాజాతి పశువులను కొనుగోలు చేసి రైతులకు ఇచ్చేవారు. వైసీపీ పాలనలో ఆ పరిస్థితి లేకపోయింది. జగన్ మోహన్ రెడ్డి ఏలుబడిలో ఉపాధి యూనిట్లు రద్దయ్యాయి. రైతులే అప్పులు చేసి సొంతంగా పాడి పశువులను కొనుగోలు చేసుకున్నారు.

# హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేపట్టిన టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 12)**

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఎస్టీ బాలికల వసతి గృహాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. వసతి గృహంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. వసతులపై ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు అసంతృప్తి వ్యక్తం చేసారు. గత ఐదేళ్ల నుంచి వైసీపీ ప్రభుత్వంలో ఎస్టీ బాలికల వసతి గృహంలో కనీస వసతులు కల్పించలేకపోయారని తెలిపారు. వసతి గృహంలో తిరిగి సమస్యలను నేరుగా చూశారు. ఈ సందర్భంగా వసతి గృహానికి కావలసిన అదనపు భవనాలు, మౌళిక వసతులను గురించి ఇప్పటికే సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకెళ్లానని, త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అత్యవసరంగా కావలసిన నీరు, లైట్లు, శానిటేషన్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో అదనపు భవనాలు, ఫ్యాన్స్, లైట్స్, మోటారు, నీటి వసతి కల్పిస్తామని తెలిపారు. విద్యార్థినులకు చదువు, వసతిపై ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# కారు ఢీ మహిళ మృతి





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)** ఒంగోలు నుండి గుంటూరు వెళుతున్న ఫార్చునర్ కారు మద్దిపాడు వద్ద గల కొష్టాలు వద్ద రోడ్డు దాటుతున్న ద్విచక్ర వాహనాన్ని శుక్రవారం రాత్రి ఢీ కొట్టింది. దీంతో వాహనం మీద ప్రయాణిస్తున్న మహిళ అక్కడికక్కడే మృతిచెందగా ద్విచక్ర వాహనదారునికి గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో ఒంగోలుకు చెందిన షేక్ నజీమున్ (46) మృతి చెందారు. భర్త ఆలీ గాయపడ్డారు. వీరు మోటర్ సైకిల్ పై పెద్దకొత్తపల్లి దర్గా దగ్గరికి వెళ్లి తిరిగి మోటార్ సైకిల్ పై ఒంగోలు వెళ్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. మద్దిపాడు ఎస్ఐ మహేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు.

# ఘనంగా మస్తాన్‌వలి జన్మదిన వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)**

తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు, 29వ డివిజన్ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి జన్మదిన వేడుకలు 29వ డివిజన్ అధ్యక్షులు పెద్ది శెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా పార్టీ కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు మస్తాన్ వలికి శుభాకాంక్షలు తెలిపారు.

# డీఈవో దృష్టికి టీచింగ్ స్టాఫ్, క్లాస్‌రూంల కొరత

## అధికారులను కలిసిన జనసేన నాయకులు గునుగులు కిషోర్





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 12)**

టీచింగ్ స్టాఫ్, క్లాస్ రూంల కొరత విషయమై డీఈఓ ఏపీసిలను జనసేన నాయకులు గునుగులు కిషోర్ కలిసారు. గత వారంలో కేఎన్ఆర్ మున్సిపల్ స్కూల్‌ని జనసేన నాయకులు గునుకుల కిషోర్ సందర్శించారు. విద్యార్థుల ఇబ్బందులను సంబంధిత అధికారులను కలిశారు. డీఈఓ టీచింగ్ స్టాఫ్‌కి కొరతను పూరించేందుకే చర్యలు తీసుకుంటున్నామని, ఒకటి రెండు రోజుల్లో టీచర్లు అందరూ కూడా వస్తారని తెలిపారు. అదే విధంగా ఏపిసి వివరిస్తూ పూతపని చేస్తే పూర్తవ్వగలిగే క్లాస్ రూములు విషయమై నిధులు సమీక్షిస్తున్నామని, ఇది కూడా రెండు, మూడు వారాల లోపల పూర్తి చేసి విద్యార్థుల అసౌకర్యాన్ని తీరుస్తామని తెలిపారు. ఇక స్కూల్లో బెంచిలు, మరుగుదొడ్ల నిర్మాణ విషయమై కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కలవాల్సిందిగా సూచించారు. ఈ విషయంలో సత్వరమే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్న నెల్లూరు రూరల్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌తో పాటు జనసేన పార్టీ పెద్దలకు ఈ స్కూల్ బెంచీలు నిర్మాణ విషయం తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు.

# గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్ల పనుల్లో జాప్యం లేకుండా చూడాలి



మురళీమోహన్ కలెక్టర్‌కు వివరించారు. ఈ ప్రాజెక్ట్ కుడికాలువ కింద 28 వేల ఎకరాలకు నీరు అందించేలా పూడికలు తీసి, పంపిణీ వ్యవస్థను బలోపేతం చేశామని చెప్పారు. ఎడమ కాలువ కింద భూసేకరణకు సమస్యలు తలెత్తడంతో వర్క్ ఆర్డర్‌ను ప్రభుత్వం రద్దు చేసిందని ఆయన వివరించారు.



# టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడిగా భూమా సేవలు మరువలేనివి

## మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణ బాబు



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)**

గతంలో పొదిలి పట్టణ టిడిపి అధ్యక్షులుగా పనిచేసిన భూమా సుబ్బయ్య సేవలు మరువలేనివని మాజీ జడ్పిటిసి కాటూరి వెంకట నారాయణబాబు (పెద్దబాబు) అన్నారు. శుక్రవారం స్థానిక అమ్మవారిశాలలో భూమా సుబ్బయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు టిడిపి, వైసిపి నాయకులు సుబ్బయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కష్టకాలంలో తెలుగుదేశం పార్టీకి పట్టణంలో వెన్నుముకగా నిలబడిన వ్యక్తిగా సుబ్బయ్య సేవలు చిరస్మరణీయమని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, టిడిపి నాయకులు సామంతపూడి నాగేశ్వరరావు, యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల తెలుగుయువత అధ్యక్షులు పోపూరి నరేష్, కల్లూరి సోమయ్య, తలమల వెంకట్రావు, తాతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు వి సాయి రాజేశ్వరరావు, మెట్టు వెంకటరెడ్డి, వైసీపీ నాయకులు కంకణాల రమేష్, జి శ్రీను, యక్కలి శేషగిరిరావు, పలువురు నాయకులు, అభిమానులు, బంధుమిత్రులు, పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులపై అంచనా

## పొదిలి పట్టణంలోని వివిధ బజార్లలో పర్యటించిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)**

పొదిలి పట్టణంలోని పలు వీధుల్లో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ శుక్రవారం పర్యటించారు. ఆంధ్ర బ్యాంకు వీధి, కోదండ రామాలయం వీధి (మాయాబజార్ వీధి), రాఘవేంద్ర సినిమా హాలు వీధి, దర్శి రోడ్డు లోని అంకాల పరమేశ్వరి , శ్రీ షిరిడి సాయిబాబా టెంపుల్ స్ట్రీట్, మహర్షి స్కూల్ వీధి, నిమ్మయ్య హోటల్ వీధి, వాసవి నగర్, బెస్త పాలెం మొదలగు వీధులలో పర్యటించి 5వ సచివాలయం ఇంజనీర్ అసిస్టెంట్ సుస్మితచే నూతన సిమెంటు రోడ్లు నిర్మాణము, సైడ్ డ్రైనేజీ కాలువలు, కొన్నిచోట్ల నాలుగు ఇంచుల సిమెంటు లేయరు, ఇంటర్నల్ డ్రైనేజ్ గురించి వివిధ పనుల ఎస్టిమేషన్స్‌కి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సహకారంతో ప్రజలకి కావాల్సిన సౌకర్యాలను త్వరలో పూర్తి చేయగలమని భాస్కర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ దివ్వెల మురళి, బెస్తపాలెం బూత్ కన్వీనర్ బొడ్డు సుబ్బయ్య, పంచాయితీ మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, సామి రాజా, భూమా శ్రీను, కోటి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం కానున్న మొహరం వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, జులై 12)**

మార్కాపురం మండలంలోని ఇడుపూర్ గ్రామంలో రేపటి నుంచి మొహరం వేడుకలు ప్రారంభం కానున్నాయి. మార్కాపురం మండలంలోని ఇడుపూరు పంచాయతీలో రేపటి నుంచి మొహరం వేడుకలు అట్టహాసంగా ప్రారంభమవుతాయి. మంగళవారం శ్రీ హజరత్ ఖాసిం స్వాముల వారి దర్గాలో పీర్లు కొలువుతీరాయి. గ్రామంలోని ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఈ పండుగ జరుపుకుంటారు. పిల్లలు లేని దంపతులు ఈ దర్గాలోని స్వామీ దగ్గర కొంగుపడితే మల్లె పూల మొగ్గలు రాలడం. ఇక్కడ విశేషం. వారికి సంతాన భాగ్యం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. ప్రధానంగా ఐదు రోజులు జరుపుకునే ఈ పండుగ 13వ తేదీన చిన్న షరగత్, (శనివారం), 17వ తేదీన పెద్ద షరగత్, (బుధవారం), 18 వ తారీఖున (గురువారం) షాహదత్‌తో పండగ ముగుస్తుంది. ఈ పండుగ పర్వదినానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి కాకుండా రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి కూడా స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడానికి వేలాది మంది భక్తులు తరలి వస్తారు.

# చెన్నమ్మ హత్య కేసులో అత్యాచారం, ఎస్సీ ఎస్టీ యాక్ట్ సెక్షన్లు

## దళిత నేత నీలం నాగేంద్రరావుకు కృతజ్ఞతలు చెప్పిన చెన్నమ్మ కుటుంబ సభ్యులు

## వారం రోజుల్లో ఛార్జ్ షీట్ వేస్తానన్న మార్కాపురం డీఎస్పీ






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 12)

యర్రగొండపాలెంలో జరిగిన తూమాటి చెన్నమ్మ హత్య కేసులో, అత్యాచారం, ఎస్సీ, ఎస్టీ యాక్ట్ సెక్షన్‌లను దళిత నేత నీలం నాగేంద్రరావు వేయించారు. శుక్రవారం యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ లో తూమాటి చెన్నమ్మ హత్య కేసులో అత్యాచారం, ఎస్సీ,ఎస్టీ యాక్ట్ సెక్షన్లు వేసిన ఆల్టర్ మెమోను నీలం నాగేంద్ర సమక్షంలో, హతురాలు చెన్నమ్మ కుమారుడు చెన్నకేశవులకు అందజేశారు. ఈ క్రమంలో హతురాలు తూమాటి చెన్నమ్మ కుటుంబ సభ్యులు నీలం నాగేంద్రరావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ తూమాటి చెన్నమ్మ హత్య కేసును యర్రగొండపాలెం పోలీసులు హైజాక్ చేసేందుకు ప్రయత్నించారన్నారు. యర్రగొండపాలెం అంబేద్కర్ నగర్‌కు చెందిన 78 సంవత్సరాల వృద్ధురాలైన తుమాటి చెన్నమ్మ ఫిబ్రవరి 7వ తేదీన బహిర్భూమికని వెళ్ళింది. కానీ చీకటి పడిన ఇంటికి రాకపోవడంతో, చెన్నమ్మ కోసం బంధువులు రాత్రంతా చుట్టుపక్కల వెతికారన్నారు. మరుసటి రోజు ఉదయం ఆమె చెప్పులు మాత్రమే బహిర్భూమి ప్రదేశంలో కనిపించడంతో, ఆ చుట్టుపక్కల వెతికిన చెన్నమ్మ బంధువులకు వాటర్ ట్యాంక్ సమీపంలోని ముళ్ళ పొదలలో చెన్నమ్మ శవం ఒంటి మీద నూలు పోగు లేకుండా కనిపించిందన్నారు. తల పగిలి రక్తం కారుతూ, ఒంటి మీద బట్టలు కూడా లేని చెన్నమ్మ శవంపై బంధువులే దుప్పటి తెచ్చి కప్పారన్నారు. చెన్నమ్మ కుమారుడు తూమాటి చెన్నకేశవులు ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 33/2024 ఐపీసీ 302 హత్య కేసుగా నమోదు చేశారన్నారు. అయితే పోలీసులు చెన్నమ్మ శవాన్ని హైజాక్ చేసి, యర్రగొండపాలెం ఏరియా హాస్పిటల్‌కు తరలించారన్నారు. కనీసం బంధువుల్ని కూడా శవాన్ని పరిశీలించేందుకు దగ్గరకు కూడా రానివ్వలేదన్నారు. పెన్షన్ డబ్బులు తీసుకొని బహిర్భూమికి వెళ్లిన చెన్నమ్మను డబ్బులు కోసం, వాటర్ సర్వీస్ సెంటర్లో పనిచేసే చత్తీస్‌ఘడ్‌కు చెందిన కశ్యప్ హత్య చేశాడని పోలీసులు పరిమిత కోణంలో విచారించి క్లోజ్ చేసేలా కుట్ర చేశారన్నారు. పోలీసుల వైఖరితో అవమాన పడిన చెన్నమ్మ బంధువులు తనకు సమాచారం ఇవ్వడంతో తాను వెళ్లి నేర స్థలాన్ని పరిశీలించానని, పోస్టుమార్టం చేసిన డాక్టర్‌తో మాట్లాడానన్నారు. బహిర్భూమికి వెళ్లే వృద్ధురాలు పెన్షన్ డబ్బులు తీసుకు వెళ్లినందు వల్ల, ఆ డబ్బులు కోసం హత్య జరిగిందని ఖాకీ కట్టుకథలు చెప్పారన్నారు. దొంగతనం కోసం హత్య జరిగితే, 78 సంవత్సరాల చెన్నమ్మ ఒంటిపై నూలు పోగు కూడా లేకుండా ఉండటాన్ని పోలీసులు ఉద్దేశపూర్వకంగా దాచి పెట్టారన్నారు. దీనికి తోడు హంతకుడు కశ్యప్ చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన బీసీ లోహార్ కులస్తుడని, క్యాస్ట్ సర్టిఫికేట్ తెప్పించి, చెన్నమ్మ హత్య కేసులో అత్యాచారంతోపాటు, ఎస్సీ,ఎస్టీ యాక్టు సెక్షన్లు వేయాలని తాను జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశానన్నారు. ఐదు నెలలైనా, చత్తీస్‌ఘడ్ నుంచి క్యాస్ట్ సర్టిఫికెట్ తెప్పించలేదన్నారు. తాను బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, గట్టిగా పట్టు పట్టడంతో, పోలీసులు క్యాస్ట్ సర్టిఫికెట్ తెప్పించి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ సెక్షన్లను, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా అత్యాచారం సెక్షన్లను యాడ్ చేశారన్నారు. ఎస్సీ,ఎస్టీ యాక్ట్ వేయకుండానే, అత్యాచారం సెక్షన్ వేయకుండానే, ఛార్జ్ షీట్ వేసేందుకు సిఐ రాములు నాయక్ అత్యుత్సాహం చూపారన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల విచారణలో పోలీసులు ఆనవాయితీగా నిర్లక్ష్యం వహిస్తున్నారని, నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన మార్కాపురం డిఎస్పీ బాలసుందరం మాట్లాడుతూ తూమాటి చెన్నమ్మ హత్య కేసులో వారం రోజుల్లో చార్జిషీట్ కోర్టుకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు మాలపాలు శాంతకుమార్, కాకుమాను రవి, చెన్నమ్మ కుమారుడు చెన్నకేశవులు, ఇతర బంధువులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు సర్వం సిద్ధం

## 17 నుంచి 5 రోజులపాటు నభూతో నభవిష్యత్ అన్న రీతిలో బారాషాహీద్ దర్గాలో రొట్టెల పండుగ







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 12)

శుక్రవారం ఉదయం 10 గంటలకు బారాషాహీద్ దర్గాలో రొట్టెలపండుగ ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులతో కలసి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, బారాషాహీద్ దర్గా ఉత్సవ కమిటీ ఛైర్మెన్ ఖాదర్ బాషాలు పరిశీలించారు. బారాషాహీద్ దర్గాలో నెల్లూరు రూరల్‌లో ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అధికారపార్టీ ఎమ్మెల్యే అయిన తరువాత ఇది తొలి ఆధ్యాత్మిక పండుగ. అందుకే అధికారుల, ముస్లిం మద్దపెద్దల, దర్గా కమిటీ సభ్యుల సూచనలు, సహాయ,సహకారాలతో రొట్టెల పండుగను విజయవంతం చేసేందుకు ముందుకు సాగుతామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పనులు జరుగుతున్నాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. గత 35 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తి ఖాదర్ బాషా, కే.వి. సుబ్బా రెడ్డి నాయకత్వంలో ప్రజా జీవితంలో పనిచేసారు. ఆ తరువాత ఆనం వివేకానంద రెడ్డి నాయకత్వంలో ప్రజా జీవితంలో పనిచేసారు. అలాంటి వ్యక్తి బారాషాహీద్ దర్గా ఉత్సవ కమిటీ ఛైర్మెన్ కావడం సంతోషకరమన్నారు. ఆ బారాషాహీదుల ఆశీస్సులు ఉంటేనే ఈ బారాషాహీద్ దర్గాకి ఛైర్మెన్ కాగలరని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు, ముస్లిం నాయకులు సయ్యద్ షమీ హుస్సేనీ, షంషుద్దీన్, సాబీర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థుల మానవహారం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 12)

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మార్కాపురం డివిజన్ న్యాయ సేవ అధికార సంస్థ పర్యవేక్షణలో తర్లుపాడు మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ సెంటర్లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో బి.చంద్రశేఖర రావు, ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి, ఏబీఎన్ డి పిచ్చయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు ఎలిమెంట్ వాడి ప్రాణాలను నిలుపుకోండి అంటూ అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పోలీసులు పాల్గొని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి స్థానిక బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. రోడ్డు ప్రమాదాల నుంచి వాహనదారులకు తలకు హెల్మెట్ పెట్టుకోవడం వలన తమ ప్రాణాలకు లో రక్షణగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి చంద్రశేఖర్, ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి, మండల న్యాయ సేవాధికారి (పి.యల్.వి) బి. శ్రీనివాసులు, జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యమ్. సుధాకర్, వెలుగు ఏపిఎం పిచ్చయ్య, వెటర్నీ అసిస్టెంట్ రామయ్య, గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభ దశలో నోటి క్యాన్సర్ గుర్తించాలి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ ఆదేశాల మేరకు డాక్టర్ భగీరధి యన్‌సిడి ప్రోగ్రాం అధికారి ఆధ్వర్యములో జి.జి.హెచ్ మెడికల్ కాలేజీ కాన్ఫరెన్సు హాల్ ఒంగోలు నందు, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటివరకు శిక్షణ పొందిన వారు 960 మంది వరకు వైద్యధికారులు, స్టాఫ్ నర్సులు, యమ్.యల్.హెచ్.పి.లు శిక్షణ పొందినారు జి.జి.హెచ్ ఒంగోలులో జరుగుతున్న క్యాన్సర్ శిక్షణ తరగతులు పాపులేషన్-బేస్డ్ స్క్రీనింగ్ సాధారణ ఎన్‌సిడిల కోసం జనాభా-ఆధారిత స్క్రీనింగ్ కోసం హేతుబద్ధత భారతదేశం యొక్క యన్.హెచ్.ఎం.,యన్.సి.డిలు, మూడు సాధారణ క్యాన్సర్‌ల కోసం జనాభా-ఆధారిత స్క్రీనింగ్‌ను ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. కమ్యూనిటీ-స్థాయి స్క్రీనింగ్ ఎన్‌సిడిలను ముందస్తుగా గుర్తించడం, నాణ్యమైన చికిత్సను అని చెబుతుంది. ఇది అట్టడుగు జనాభాకు అమలు సాధారణ ఆరోగ్య వ్యవస్థలో విలీనం చేయబడుతుంది. ప్రణాళిక, పర్యవేక్షణ, నివేదిక కోసం జిల్లా ఎన్ సిడి సెల్ మద్దతు ఇస్తుంది. లక్ష్యాల క్రింద జనాభా-ఆధారిత స్క్రీనింగ్, క్రమబద్ధమైన తనిఖీల కోసం నిర్దిష్ట జనాభా, మధుమేహం, రక్తపోటు, సాధారణ క్యాన్సర్‌ల వంటి పరిస్థితులపై దృష్టి సారిస్తుంది. ఈ ప్రోయాక్టివ్ విధానం ముందస్తుగా గుర్తించడం, జోక్యాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది, ఇందులో భాగముగా సర్వజన ఆసుపత్రి నందు ప్రాథమిక, పట్టణ ఆరోగ్య వైద్యాధికారులకు, యమ్.ఎల్.హెచ్.పి.లకు ఏ.యన్.యమ్.లకు కాన్సర్ నివారణకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. క్యాన్సర్ను గుర్తిస్తే చికిత్స సులభమవుతుందని చెప్పారు. నోటి క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించకపోతే శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించి ప్రాణాంతకం అవుతుందన్నారు. శిక్షకురాలు డాక్టర్ తిరుమలరావు అసిస్టెంట్ పొఫెసర్ , ప్రివెంటివ్ ఆంకాలజి నోడల్ అధికారి సర్వజన ఆసుపత్రి ఒంగోలు మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ హ్యూమన్ పాపిల్లోమా (హెచ్పీవీ) వైరస్ కారణంగా వస్తుందన్నారు. వైరస్ సోకిన 10 నుంచి 15 ఏళ్ల తర్వాత క్యాన్సర్గా మారుతుందని చెప్పారు. 9 నుంచి 14 ఏళ్ల వయస్సులో హెచ్పీవీ వ్యాక్సిన్ ఇస్తే ఈ క్యాన్సర్ నివారించవచ్చన్నారు. 30 ఏళ్లు దాటిన మహిళలు లక్షణాలు లేకపోయినా పరీ క్షలు చేయించుకోవాలని సూచించారు. వివాహ మైన మహిళలు ఏటా పాపి స్మియర్ టెస్ట్ చేయించుకోవాలని యన్.సి.డి నోడల్ అధికారిణి డాక్టర్ భగీరధి తెలిపారు. డాక్టర్ బి. శ్రీదేవి ప్రొఫెసర్, హెడ్ కమ్యూనిటీ మెడిసన్ విభాగము వారు మాట్లాడుతూ క్యాన్సర్ను ప్రాథమికంగా గుర్తించ గలిగితే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. కౌమారదశ బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ వేయడం వల్ల 70 నుంచి 80 శాతం వరకు గర్భాశయ ముఖద్వారం ద్వారా క్యాన్సర్ రాకుండా అడ్డుకో వచ్చన్నారు. ఈ కార్యక్రములో డాక్టర్ వేదుకొండలరావు జి.జి.హెచ్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, డాక్టర్ తిరుమలరావు మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ భగీరధి ఆర్.బి.ఎస్.కె. నోడల్ ఆఫీసర్, డాక్టర్ నరేంద్ర, డాక్టర్ నాభి, జిల్లా క్యాన్సర్ రిసోర్స్ పర్సన్స్ , డాక్టర్ రమ్య డెంటల్ సర్జన్, డాక్టర్ హేమ సుధా, డాక్టర్ శ్వేతా గైనకాలజిస్ట్స్, మొదలగు డాక్టర్స్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# పరిశ్రమల నిర్వహణ భద్రతా ప్రమాణాల మేరకు ఉండాలి

## కలెక్టర్ తమీమ్ అన్సారియా





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 12)

పరిశ్రమల నిర్వహణ నిర్దేశిత భద్రతా ప్రమాణాల మేరకు ఉండేలా చూడాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి ఉల్లంఘనలు సహించబోనని ఆమె చెప్పారు. శుక్రవారం ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో జిల్లా పరిశ్రమల కేంద్రం (డి.ఐ.సి.), కాలుష్య నియంత్రణ మండలి (పి.సి.బి.), ఏ.పి.ఐ.ఐ.సి., అగ్నిమాపక, ఫ్యాక్టరీలు, కార్మిక శాఖ అధికారులతో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాల వారీగా చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, పర్యావరణ పరిరక్షణ, తదితర అంశాలపై సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కి వివరించారు. దీనిపై ఆమె స్పందిస్తూ పరిశ్రమల నిర్వహణ నిబంధనల మేరకు ఉండేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కార్మికులకు యాజమాన్యాల ద్వారా లభించాల్సిన ప్రయోజనాలలో ఏమాత్రం ఉల్లంఘన ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లా నుంచి వలసలు నివారించడానికి స్థానికంగా ప్రతిపాదిత పరిశ్రమలు త్వరగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాలలతో ఎవరూ పనిచేయించు కోకుండా చూడాలని, పోలీసు, ఐ.సి.డి.ఎస్., కార్మిక, విద్యా శాఖ అధికారులు సంయుక్తంగా సోదాలు. అవగాహనా కార్యక్రమాలను ఉధృతం చేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో డి.ఐ.సి. జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, పి.సి.బి. ఈ.ఈ. రాఘవరెడ్డి, ఏ.పి.ఐ.ఐ.సి. జడ్.ఎం విజయరత్నం, జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీకాంత్, ఫ్యాక్టరీలు, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి

## పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన విజయ డెయిరీ ఛైర్మన్, సిబ్బంది



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 12)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్ ఆనంద్‌ను నెల్లూరు విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, విజయ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణమోహన్, డెయిరీ సిబ్బంది తదితరులతో కలిసి నూతన జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# డిగ్రీ ఫలితాలలో శ్రీహర్షిణి విద్యార్థికి యూనివర్సిటీ ఫస్ట్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో నాలుగవ సెమిస్టర్ ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. అందులో శ్రీహర్షిణి డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించి విజయ ఢంకా మోగించారు. బీఎస్సీ బయోటెక్నాలజీ, మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ విభాగంలో ఎం పావని 990/1000 మార్కులతో మొదటి స్థానం సాధించారు. ఎం మెర్సి 967 /1000 రెండవ స్థానం, కె చంద్రిక 955 /1000 మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ ఫిజిక్స్ విభాగంలో టి విజయలక్ష్మి 883 /900 మార్కులతో మొదటి స్థానం సాధించారు. పి వైష్ణవి 879/900 మార్కులతో రెండవ స్థానం, జి శివపార్వతి 866/900 మూడో స్థానం సాధించారు. బిఎస్సి స్టాటిస్టిక్స్ విభాగంలో కే సుజిత 876/900 మార్కులతో మొదటి స్థానం, జి లావణ్య 873/ 900 రెండవ స్థానంలో, కె సోని 872/900 మార్కులతో మూడవ స్థానం సాధించారు. బీఎస్సీ బోటనీ- జువాలజీ- కెమిస్ట్రీ విభాగంలో బి. అనూష 973/ 1000 మార్కులతో మొదటి స్థానం, ఎస్కే ఆషాభాను 963 /1000 రెండో స్థానంలో, వి.ఆశ్రయ 940/1000 మార్కులతో మూడవ స్థానం సాధించారు. బి సి ఏ విభాగంలో యు అర్చన 935/ 1000 మార్కులతో మొదటి స్థానం, జే ఆదిలక్ష్మి 934/1000 మార్కులతో రెండవ స్థానం, వై గంగాభవాని 925/1000 మార్కులతో మూడవ స్థానం సాధించారు.



ఎం.పావని BTMBC-990/1000 | టీ.విజయలక్ష్మి B.Sc (comp)-883/900 | యు.అర్చన BCA-935/1000 | ఈ.వెంకట లహరి BCOM-731/800 | ఎస్ కె . హప్స BBA-598/700 | కె.ఆశీర్వాదం BA-497/600

బీఎస్సీ అగ్రికల్చర్ విభాగంలో కే సింధుజ 940/1000 మార్కులతో మొదటి స్థానం, పి సాద్విక 925/ 1000 రెండవ స్థానం, ఎం.నసీంమున్నీసా 922 /1000 మూడో స్థానం సాధించారు. బీఎస్సీ ఆక్వాకల్చర్ విభాగంలో జి త్రివేణి 854/ 1000 మార్కులతో మొదటి స్థానం, ఎస్ అనిల్ 824/ 1000 మార్కులతో రెండవ స్థానం సాధించారు. బిఎస్సి టాలీ విభాగంలో జి లక్ష్మి 886/ 1000 మొదటి స్థానం, ఎస్ శివశంకర్ రెడ్డి 885/1000 రెండవ స్థానం, జి పూజిత 882/ 1000 మూడవ స్థానం సాధించారు. బీకాం విభాగంలో ఈ వెంకట సాయి లహరి 731/800 మార్కులతో మొదటి స్థానం, సిహెచ్ సింధు 724/800 రెండవ స్థానం, ఎస్ భాగ్యశ్రీ 716/800 మార్కులతో మూడవ స్థానం సాధించారు. బి బి ఏ విభాగంలో ఎస్కే హప్స 598/700 మార్కులతో మొదటి స్థానం, సిహెచ్ గీతిక 584/700 మార్కులతో రెండవ స్థానం, కే మునిషా సాయినాథ్ 567/700 మార్కులతో మూడో స్థానం సాధించారు. బిఏ విభాగంలో కే ఆశీర్వాదం పాల్ 497/600 మార్కులతో మొదటి స్థానం, ఎస్కే గణేష్ 496/600 రెండవ స్థానం, కే రేష్మ 491/600 మార్కులతో మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ గోరంట్ల రవికుమార్ గారు మాట్లాడుతూ ప్రతి సెమిస్టర్ క్రమం తప్పకుండా యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధిస్తున్న విద్యార్థులు శ్రీహర్షణి విద్యార్థులు కావడం గర్వకారణం అని తెలిపారు. డిగ్రీతో పాటు విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ కల్పిస్తున్న ఏకైక విద్యా సంస్థ శ్రీ హర్షిణి అని తెలియజేశారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు 775 మంది విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాసులు రెడ్డి, ఏవో ర్యాంకర్స్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధిరీష్, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## సరసమైన ధరలకే నాణ్యమైన సరుకుల అమ్మకం






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 12)**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 36వ డివిజన్ ఫతే ఖాన్ పేట రైతు బజార్‌లో కొనుగోలు కేంద్రాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , ఆర్డీవో మలోల సందర్శించారు. నిత్యవసర వస్తువులైన కందిపప్పు, బియ్యంను మార్కెట్ ధరల కంటే తక్కువగా అందించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే మోడల్ డిగ్రీ కళాశాల పూర్తి

### యర్రగొండపాలెంలోని మోడల్ డిగ్రీ కళాశాల ఆకస్మిక తనిఖీ చేపట్టిన టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు







**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, జులై 12)**

కూటమి ప్రభుత్వంలోనే మోడల్ డిగ్రీ కళాశాల పూర్తి చేసి విద్యార్థులకు వసతి కల్పిస్తామని టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అసంపూర్తిగా ఉన్న డిగ్రీ కళాశాలను నేరుగా వెళ్లి పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్, అధికారులకు అడిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న డిగ్రీ కళాశాల పూర్తి చేయడానికి కావలసిన నిధుల గురించి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు అడిగి తెలుసుకున్నారు. గత ఐదేళ్ల నుంచి వైసీపీ ప్రభుత్వంలో మోడల్ డిగ్రీ కళాశాల కనీస వసతులు కల్పించలేకపోయారని, ఒక్క ఇటుక కూడా వేయకుండా 5 సంవత్సరాలు కాలయాపన చేశారని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మోడల్ డిగ్రీ కళాశాలకు కావల్సిన బాలుర, బాలికల వసతి గృహాలు, మౌళిక వసతులను గురించి ఇప్పటికే సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకెళ్లానన్నారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అత్యవసరంగా కావల్సిన మౌళిక వసతులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో అసంపూర్తి భవనాలు పూర్తి చేసి వసతి గృహాలను అందుబాటులో తీసుకు వస్తామని, నియోజకవర్గంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నిత్యావసర కేంద్రాలను ప్రారంభించిన టీడీపీ నేతలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)**

పొదిలి ప్రజలకు తక్కువ ధరలో నిత్యవసర కందిపప్పు, బియ్యం అందించే కేంద్రాలను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, ఏఎస్ఓ రవి, పొదిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుద్దుస్ లు శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. పొదిలి డాల్ మిల్లర్స్ అసోసియేషన్ వారు, రైస్ హెూల్‌సేల్ షాపుల వారు సహకరించారు. పొదిలి చిన్న బస్టాండ్‌లోని హరిహరపుత్ర డాల్‌మిల్ (ఓల్డ్ గోపాలకృష్ణ డాల్ మిల్ నందు) సరసమైన ధరలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన కందిపప్పు కేంద్రాన్ని, పొదిలి మెయిన్ రోడ్డు లోని వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ నిర్వాహకులు నుగ్గు పోలయ్య, సుబ్రహ్మణ్యేశ్వర ట్రేడర్స్ నిర్వహకులు రావికింది సుబ్రహ్మణ్యం షాపుల నందు బియ్యపు కేంద్రాలని రెండిటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పొదిలి పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు ఈ నిత్యవసర కేంద్రాలలో కందిపప్పు, బియ్యాన్ని అతి తక్కువ ధరకు కొనుగోలు చేయాలని తెలుగుదేశం నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిటి రామ నారాయణరెడ్డి, డేవిడ్ రాజు, మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతీరావు, విఆర్ఓ నారాయణ, యాకూబ్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లికార్జున, కోటి, వ్యాపార సంస్థ నాయకులు గునుపూడి చెంచు సుబ్బారావు, పైడిమర్రి శ్రీనివాసులు, అంగులూరి నాగరాజు, పైడిమర్రి కృష్ణ, మంచిగంటి రామకృష్ణ, గంగిశెట్టి సురేష్, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.





## జీవీఎస్ఎం కళాశాలలో మలాలా యూసఫ్ జాయ్ జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 12)**

ఉలవపాడు జీ.వీ.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉలవపాడులో శుక్రవారం మలాల యూసఫ్ జాయ్ జన్మదిన వేడుకలు ప్రిన్సిపల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మలాలా గురించి ఆమె విద్య కోసం తాలిబన్‌లను ఎదిరించిన మహిళా కార్యకర్తగా అతి చిన్న వయసులో 17 సంవత్సరాల వయసులో నోబెల్ శాంతి బహుమతి పొందిన మహిళగా ప్రసిద్ధి చెందారన్నారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఒక గమ్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థానంలో ఉండాలని ప్రసంగించారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.సుజాత మాట్లాడుతూ ప్రతికూల పరిస్థితులను కూడా ఎదిరించి విద్య కోసం పోరాడిన మలాల యూసఫ్ జాయ్ మనకు స్ఫూర్తిదాయకంగా తీసుకుని విద్యార్థులందరూ కూడా తమ గమ్యాన్ని చేరుకునే వరకు విశ్రమించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎదురెదురుగా ఢీకొన్న రెండు ద్విచక్ర వాహనాలు

### ఒకరికి తీవ్ర గాయాలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 12)**

ఎదురెదురుగా ఢీకొన్న రెండు మోటార్ సైకిల్ వలన ఒకరి తీవ్ర గాయాలైన ఘటన శుక్రవారం ఉదయం దరిమడుగు మార్కెట్ యార్డ్ పోలీస్ అవుట్ పోస్ట్ టి జంక్షన్ వద్ద జరిగింది. ఈ ఘటనలో రెండు వాహనాలపై ప్రయాణిస్తున్న బద్వేడు చెర్లోపల్లి గ్రామానికి చెందిన చిట్యాల తిరుపతి రెడ్డికి తలకు బలమైన గాయం కావడంతో హుటాహుటిన మార్కాపురం వైద్యశాలకు తరలించడం జరిగింది. మరో ఇద్దరికి కాసు శ్రీనివాస్ రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. ఒకరు వేములకోట గ్రామానికి చెందిన వారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మెరుగైన చికిత్స కోసం తిరుపతిరెడ్డి అనే యువకుడ్ని మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు.

## ఎమ్మెల్యే కందులను కలిసిన మార్కాపురం మెడికల్ కాలేజీ స్టాఫ్, వైద్యులు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 12)**

ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయుంచుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డిని జవహర్ నగర్‌లో స్వగృహంలో మార్కాపురం మెడికల్ కాలేజీ స్టాఫ్, ఆసుపత్రి వైద్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెడికల్ కాలేజీ ప్రగతి గురించి వాకబు చేసారు.





# గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

## ప్రజా ప్రతినిధులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆ దిశగా దృష్టి సారించాలి

## అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటిన ముత్తుకూరు విద్యార్థులకు, ప్రోత్సహించిన కోచ్ శరత్‌కు అభినందనలు

## ముత్తుకూరులోని ఈదూరు ఈశ్వరమ్మ జిల్లా పరిషత్ హైస్కూలులో పలు పాఠశాలల విద్యార్థులకు విద్యాసామగ్రి కిట్ల పంపిణీ

## సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి









(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 12)

స్కూళ్లలో డ్రాపవుట్ విద్యార్థుల్లో ఎక్కువ శాతం మంది గిరిజనులు ఉండటం బాధాకరమని ఈ పరిస్థితిలో మార్పు రావాల్సిన అవసరం ఉందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రజాప్రతినిధి గిరిజనుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నేను కూడా టీపీ గూడూరు మండలం మల్లికార్జునపురం, ముత్తుకూరు మండలం పైనాపురం చిన్నసంఘాన్ని దత్తత తీసుకున్నానని పేర్కొన్నారు. పేదరికంలో ఎక్కువగా మగ్గిపోతున్న అమాయకులు గిరిజనులేనని, బాల్య వివాహాలు కూడా గిరిజనుల్లోనే జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో పెత్తనం చేసిన పెద్దమనుషులు గిరిజనుల నోళ్లు కొట్టి వారి భూములు లాక్కుని అమ్మేసుకున్నారు. దీనిపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరూ కూడా గిరిజనుల పరిస్థితుల్లో మార్పు తేవడానికి కృషి చేయాలని కోరారు. నేను నా నియోజకవర్గంలోని ప్రతి గిరిజన కాలనీని సందర్శిస్తానని, వారి పరిస్థితిలో మార్పు తేవడానికి నా వంతు ప్రయత్నం చేస్తానన్నారు. ముత్తుకూరు హైస్కూలుకు ఈదూరు ఈశ్వరమ్మ అప్పట్లో ఐదెకరాల స్థలం ఇవ్వడం గొప్పవిషయమన్నారు. ఈ స్కూలు విద్యార్థులు స్కేటింగ్‌లో ఇంటర్నేషనల్ అవార్డులు పొందడం, గిన్నీస్ రికార్డులు నమోదు చేయడం అభినందనీయమన్నారు. స్వచ్ఛందంగా శిక్షణ ఇచ్చి ప్రోత్సహిస్తున్న కోచ్ శరత్‌కు అభినందనలు. సీఎస్ఆర్ నిధులు వెచ్చించి క్రీడాపరంగా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తానని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హామీ ఇచ్చారు.

### ఎమ్మెల్యే కందుల ఆదేశాలతో ఊపందుకున్న అభివృద్ధి పనులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)

మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల ఆదేశాలతో పొదిలిలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. పొదిలి మండలం టీడీపీ అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షులు ముల్లా ఖుద్దుస్ ఆధ్వర్యంలో ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. పొదిలి బ్రాహ్మయ్య తోటలో బుగ్గచలం నీటి పైపు లైన్‌ను టీడీపీ నాయకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ ఇంచార్జి ముక్కర కిరణ్, ప్రకాశం జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి షేక్ గౌస్ బాషా, ఎర్రంపల్లి కిరణ్మయి, నరేంద్ర, నగర పంచాయతీ సిబ్బంది కరీముల్లా, ఇతర టీడీపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

### రికార్డులను పరిశీలించిన ఎంపీడీవో తోట చందన



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 12)

మార్కాపురం మండలం తిప్పాయపాలెం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను ఎంపీడీవో తోట చందన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులు పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించి విద్యార్థులను పాఠశాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంగ్లీష్ రైటింగ్ స్కిల్స్‌ను పరీక్షించారు. గ్లోబల్ వార్మింగ్ , వాతావరణ మార్పు యొక్క పాఠ్యాంశాన్ని విద్యార్థులకు బోధించారు.

### దివ్యాంగ బాలికకు వీల్ చైర్ పంపిణీ చేసిన జేసీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 12)

ఒంగోలులో శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ ప్రాంగణంలో బేస్తవారిపేట మండలం సలకలవీడు మజరా కొత్తపల్లి గ్రామానికి



చెందిన చింతా నాగమణి అనే బాలికకు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ వీల్ చైర్ అందజేశారు. లబ్ధిదారుని అమ్మమ్మ చింత సారమ్మతో పాటు పలువురు నాగమణికి వీల్ చైర్ లేనందువలన ఎదురవుతున్న ఇబ్బందులను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చనని లబ్ధిదారునికి వీల్ చైర్ సమకూర్చాల్సిందిగా ఆదేశించారు. దీంతో సంబంధిత సిబ్బంది వీల్ చైర్‌ను కలెక్టరేట్ ప్రాంగణంనకు తీసుకురాగా జాయింట్ కలెక్టర్ నాగమణికి అందజేశారు. దీంతో జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### చతుకుపాడు ఇసుక డంప్‌ని తనిఖీ చేసిన రెవెన్యూ అధికారులు



(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జులై 12)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకు వచ్చిన ఉచిత ఇసుక విధానం అమలులో అవకతవకలకు తావు లేకుండా ఎప్పటి కప్పుడు జరుగుమల్లి రెవెన్యూ అధికారులు స్వయంగా తనిఖీలు చేపట్టారు. జరుగుమల్లి మండలం చతుకుపాడులో ఉన్న రెండు ఇసుక డంప్‌ల ద్వారా ప్రభుత్వ నిబంధనల మేరకు ఉచితంగా ఇసుక తీసుకు వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. డంప్ నుండి అక్రమంగా తరలిపోకుండా తహసీల్దార్ కె.ఎస్. చక్రవర్తి తమ సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమణయ్యతో కలిసి శుక్రవారం ఇసుక డంప్ ని తనిఖీ చేశారు. ఇసుక డంప్ నుండి ఎవరైనా అక్రమంగా తరలిస్తే అలాంటి వారి పై చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చక్రవర్తి వెంట ఆర్ఐ రమణయ్యతో పాటు రెవెన్యూ సిబ్బంది మధు సూధన్, రామారావు, చైతన్య, బబ్బూరి శ్రీను, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## కుటుంబ విలువలకు పట్టం కట్టిన “నాలోన నీవే” ఉత్సాహంగా రంగ భూమి నాటిక ప్రదర్శనలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 12)

జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం 7వ వార్షికోత్సవం సందర్భంగా సివీఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో శుక్రవారం రాత్రి జరిగిన నాటికల ప్రదర్శనలు ప్రేక్షకుల్ని చైతన్యపరిచాయి. సందేశాత్మక హాస్య కథనాలతో భిన్న వైవిధ్యాలను ప్రదర్శించి కళాకారులు చూపరులను కేరింతలు కొట్టించారు. రంగ భూమి అధ్యక్షులు బేతంశెట్టి హరిబాబు, ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాదు, కోశాధికారి ధేనువకొండ వెంకట సుబ్బారావు, కమిటీ సభ్యులు నిర్వాహకులుగా వ్యవహరించారు. ప్రదర్శనలో భాగంగా ముందుగా శ్రీకరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ గుంటూరు వారు బొమ్మిడి రామకృష్ణ రచనా దర్శకత్వంలో”నాలోన నీవే”నాటికను చక్కగా ప్రదర్శించారు. కళాకారులు తమ పాత్రలో ఒదిగిపోయారు. సంభాషణలు చురుకుదనాన్ని కలిగిస్తూ మనల్ని ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. నేపద్య సంగీతం రంగా అలంకరణ నాటికకి ప్రత్యేక ఆకర్షణ. కథాగమనానికి వస్తే జానకి గర్భంతో ఉంటుంది. జానకి భర్త శ్రీరామ్ పదే పదే అతని తల్లిని చులకన చేస్తూ మాట్లాడుతూ ఉంటాడు. ఇది జానకికి నచ్చదు. రేపు తనకు పొట్టబోయే బిడ్డ కూడా శ్రీరాం లాగా ప్రవర్తిస్తే తన పరిస్థితి ఏమిటి అని డిప్రెషన్‌కి లోనవుతుంటుంది. దీని అంతటికీ కారణం ఆమె సున్నిత మనస్తత్వం వల్ల గతంలో ఏర్పడిన కొన్ని సమస్యలే. వాటి వల్ల ఆమెకు ఏర్పడుతున్న అనవసరమైన ఆందోళనలను దూరం చేసేందుకు శ్రీరామ్, జానకి తండ్రి ధర్మాత్మతో కలిసి నాటకమాడుతాడు. అంతేగాని తల్లి పార్వతమ్మ మీద అతనికి ప్రేమ లేక కాదు. చివరికి ఈ విషయాలన్నీ తెలుసుకున్న జానకి ఊపిరి పీల్చుకొని మనసారా నవ్వుతుంది. అప్పుడు తల్లి గర్భంలో పసిబిడ్డగా తానే.... ఇప్పుడు తన గర్భంలో పసిబిడ్డగా భర్త రూపమే, నాలోన నీవే నంటూ... నాటికను ఉత్తేజంగా మూవీ ముగిస్తుంది. జానకి పాత్రలో కరణం సరిత, పార్వతి పాత్రలో ఉమామహేశ్వరి, శ్రీరామ్‌గా బొమ్మిడి రామకృష్ణ, ధర్మాత్మగా బొమ్మిడి రాయుడు పోటీపడి నటించారు. రెండవ నాటికగా తిరుమల ఆర్ట్స్ గుంటూరు వారు కమల కంటి మోహన వలి రచన, దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చిన”చీకట్లో చిందులాట’ప్రేక్షకుల్ని అత్యంత గిలిగింతలు పెట్టించింది. కడుపుబ్బ నవ్వించింది. బుచ్చయ్య కూతురు గజలక్ష్మి ఆకారం చూసి ఎవరూపెళ్లి చేసుకోవడానికి ముందుకు రారు. దీంతో బుచ్చయ్య వివాహాల మధ్యవర్తి కొండయ్య సహాయంతో సుందరంకి చీకట్లో వివాహం జరిపించి తన కూతుర్ని అంటగడతాడు. అయితే సుందరం మాత్రం తక్కువ తినలేదు. ఒక కండిషన్ పెట్టి బుచ్చయ్యని ఇంటిలోంచి వెళ్లిపోమంటాడు. కొన్నాళ్ల తర్వాత బుచ్చయ్య తన దగ్గర పనిచేసే డ్రాయర్ అనే వ్యక్తిని.... వీళ్ళ కొత్త కాపురం చూసి రమ్మని పంపిస్తాడు. అయితే సుందరం అతనిని దయ్యం పేరుతో హడల కొట్టి భయపెడతాడు. విషయం తెలుసుకున్న బుచ్చయ్య మాంత్రికుడు వేషంతో సుందరం ఆట కట్టిస్తాడు. చివరికి సుందరం మామగారి కాళ్ళ మీద పడి క్షమాపణ కోరుకుంటాడు. గజలక్ష్మి గర్భం దాల్చడంతో అందరి ఆనందానికి అవధులు లేకుండా పోతాయి. ఈ విధంగా కొత్తదనం కనిపించడంతో నాటికని ప్రేక్షకులు మనసారా స్వీకరించారు. ముగింపు సభలో అతిథులుగా పాల్గొన్న ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమరావు, జిల్లా సంగీత కళా కారుల సంఘాల ప్రతినిధులు ఏల్చూరి అనంతలక్ష్మి ,కొమ్ము విజయ కుమార్ పెండ్యాల సాయి మాస్టర్ లు తమ ప్రసంగాలలో రంగభూమి చేస్తున్న సేవల్ని వివరించారు. ప్రతి రెండవ శనివారం ప్రదర్శనలు ఏర్పాటు చేస్తూ అనేకమంది కళాకారులకి వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ శనివారం రాత్రి 6 గంటల నుంచి సివీఎన్ ఆవరణలో ఉత్సవాల ముగింపు సభ ఉంటుందన్నారు. పలువురు మంత్రులు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## జీవీఎస్ఎంలో అంతర్జాతీయ డెంగీ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 12)

ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల శాఖ విభాగ, కళాశాల బీసీడీఈ అంబాసిడర్ ఆధ్వర్యంలో ప్రపంచ డెంగ్యూ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి మాట్లాడుతూ డెంగీ జ్వరం అనేది బాధాకరమైన, బలహీనపరిచే దోమల ద్వారా సంక్రమించే వ్యాధి, రెండవసారి డెంగీ వైరస్ సోకిన వ్యక్తులు తీవ్రమైన వ్యాధిని అభివృద్ధి చేసే ప్రమాదం చాలా ఎక్కువ. డెంగీ జ్వరం యొక్క లక్షణాలు అధిక జ్వరం, దద్దుర్లు, తలనొప్పి, కండరాలు, కీళ్ల నొప్పులు. కొన్ని తీవ్రమైన కేసులు రక్తస్రావం, షాక్‌కు దారితీస్తాయి. ఇది ప్రాణాంతకమవుతుంది. ఆమె పిల్లలకు వివరించారు. ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ చి.మాణిక్యరావు, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ శివప్రసాద్ కుమార్ మాట్లాడుతూ డెంగీ వైరస్ గల కారణాల గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశా వైస్ ప్రిన్సిపాల్ జి.సాయి సురేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## పొగాకు మార్కెట్ ధరలు సుస్థిరంగా లభిస్తాయనేందుకు అవకాశం లేదు

### అంతర్జాతీయంగా ఉన్న పరిస్థితులను అనుసరించి, వివిధ దేశాల్లోని పొగాకు పంట సాగు, ఉత్పత్తి, ఇతర అంశాల ఆధారంగా లభిస్తాయి

### పొదిలి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో వేలం నిర్వహణ అధికారి జి గిరి రాజకుమార్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 12)

పొగాకు రైతుల అవగాహన సదస్సు శుక్రవారం పొదిలి పొగాకు బోర్డు వేలం కేంద్రంలో వేలం నిర్వహణ అధికారి జి.గిరి రాజకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రస్తుత పొగాకు మార్కెట్లో లభిస్తున్న ధరలు అంతర్జాతీయంగా ఉన్న పరిస్థితులను అనుసరించి, వివిధ దేశాల్లోని పొగాకు పంట సాగు, ఉత్పత్తి , ఇతర అంశాల ఆధారంగా లభిస్తున్న సంగతి రైతు సోదరులందరూ గ్రహించాలన్నారు. పొగాకు మార్కెట్ ధరలు ఈ సంవత్సరం ఇలాగే సుస్థిరంగా లభిస్తాయి అనుటకు అవకాశం లేదన్నారు. ప్రస్తుత మార్కెట్ ధరలను అనుసరించి పొగాకు రైతులు అధిక ధరలు వెచ్చించి పొలాలు, పొగాకు బార్నీలను లీజుకు తీసుకొని చేయు వ్యవసాయం లాభసాటి కాదని గ్రహించాలన్నారు. అధిక ధరలకు పొగాకు బార్నీలను, పొలాలను కౌలుకు తీసుకుని చేయు వ్యవసాయం నష్టదాయకం, గత గత రెండు సంవత్సరములు, ప్రస్తుత వంట కాలమునకు లభిస్తున్న పొగాకు ధరలను పరిగణనలోకి తీసుకొని రైతు సోదరులు పొగాకు బోర్డు అనుమతి లేకుండా పొగాకు బార్నీలను నిర్మించిన ఎడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుని వారి ప్రస్తుత లైసెన్సులను రద్దు పరచడం జరుగుతుందన్నారు. ఈ విషయంను గ్రహించాలన్నారు. పొగాకు బోర్డు సూచించిన మేరకు మాత్రమే పొగాకు సాగును , ఉత్పత్తిని పరిమితం చేసుకొని వ్యవసాయం చేయవలసినదిగా రైతు సోదరులకు మనవి చేశారు. ఒక్క పొగాకు పంట మీద మాత్రమే ఆధారపడకుండా లాభసాటిగా ఉండే ప్రత్యామ్నాయ పంటలను కూడా సాగు చేయాలని రైతు సోదరులకు సూచన విచక్షణ రహితంగా పలు ప్రాంతాల్లో లోతట్టు పల్లపు ప్రాంతాలలో పొగాకు సాగును చేయవద్దని రైతులకు సూచించారు. రైతులు ఉత్తమమైన యాజమాన్య పద్ధతులు పాటించి నాణ్యమైన పొగాకు దిగుబడులు సాధించాలన్నారు. భూసారాన్ని పెంపొందించటానికి రైతు సోదరులు తప్పనిసరిగా తమ పొలాలలో పచ్చిరొట్ట పైరులను సాగు చేయవలసినదిగా రైతు సోదరులకు సూచించారు. పొగాకు మల్లె వంటి సమస్య ఆత్మక పొలాలలో పొగాకు సాగును అదును దాటిన తరువాత సాగు చేయటం నష్టదాయకమని, గ్రేడ్లు పొగాకు ఉత్పత్తి అయ్యి రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. పొగాకు బోర్డు అనుమతి లేనిదే నూతనముగా పొగాకు బార్నీలను నిర్మించరాదన్నారు. అత్యుత్సాహంతో నూతనముగా అధిక ధరలు వెచ్చించి పొగాకు బార్నీలను నిర్మించడం రైతులకు వ్యక్తిగతంగా ఆర్థిక నష్టం చేకూరడంతో పాటు వారి లైసెన్సులను కూడా రద్దు పరచడం జరుగుతుందన్నారు. ప్రస్తుత పొగాకు మార్కెట్ లోని పరిస్థితులను, రైతులు వారి వారి పొలాల క్షేత్రస్థాయి పరిస్థితులను బార్నీల నిర్వహణను వాతావరణ పరిస్థితులను, ముఠాపని వారి లభ్యతను తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే పొగాకును పొగాకు బోడ్డు అనుమతించిన మేరకు మాత్రమే సాగు చేసి నాణ్యమైన పొగాకు దిగుబడులు పొందవలసినదిగా జి గిరి రాజ్ కుమార్ సూచించారు.

# విజయవంతంగా ముగిసిన పొంగూరు నారాయణ క్రికెట్ టోర్నమెంట్

- విన్నర్‌గా నవాజ్ 11 టీం
- రన్నర్‌గా లగాన్ టీం
- యువత కోసమే పొంగూరు నారాయణ క్రికెట్ టోర్నమెంట్
- రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి
- విజేతలకు ట్రోఫీతో పాటు నగదు బహుమతి అందచేసిన రమాదేవి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 12)**

నెల్లూరు నగరం వీఆర్సీ మైదానంలో 39వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి అన్నంగి ప్రసాద్ ఆధ్వర్యంలో పొంగూరు నారాయణ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌తో విజయవంతంగా ముగిసింది. ఫైనల్స్ లో నవాజ్ 11 టీం, లగాన్ టీంలు హెూరా హెూరీగా తలపడ్డాయి. క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా ఆడారు. ఫైనల్స్‌లో విజేతగా నవాజ్ 11 టీం నిలవగా, రన్నర్‌గా లగాన్ టీం విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి విచ్చేశారు. ముందుగా రమాదేవికి 39వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి అన్నంగి ప్రసాద్, టీడీపీ నాయకులు, టోర్నమెంట్ ఆర్గనైజర్ నందులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజేతులకు ట్రోఫీతోపాటు విన్నర్ నవాజ్ 11 టీంకి రూ. 20వేలు నగదు బహుమతి, రన్నర్ లగాన్ టీంకి రూ. 10వేలు నగదు బహుమతిని రమాదేవి అందచేసి అభినందించారు. అనంతరం పొంగూరు రమాదేవి క్రీడాకారుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. నారాయణ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్‌లో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిలో ఆరోగ్యగంగా ఉండాలని ఆలోచన పెరిగిందన్నారు. ఆరోగ్యవంతంగా ఉండాలంటే ఒక్క క్రీడలతోనే సాధ్యమని చెప్పారు. ముఖ్యంగా యువత క్రీడల్లో బాగా రాణించాలని ఆమె కోరారు. యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంతో వారు ఆరోగ్యంగా ఉండాలన్న మంచి ఉద్దేశంతోనే నారాయణ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ టోర్నమెంట్ మొత్తం 40



టీమ్‌లు పాల్గొన్నాయని చెప్పారు. టోర్నమెంట్ విన్నర్‌గా నవాజ్ 11 టీం నిలవగా, రన్నర్‌గా లగాన్ టీం నిలిచిందన్నారు. అలాగే మూడో స్థానంలో సీఏఎం, లెవన్ స్టార్స్ టీంలు నిలిచాయన్నారు. ఈ టోర్నమెంట్‌లో యువత ఎంతో ఉత్సాహవంతంగా పాల్గొన్నారన్నారు.

మొదటి బహుమతి రూ. 20వేలు, ద్వితీయ బహుమతి రూ. 10వేలు, తృతీయ బహుమతి రూ. 7వేలు చొప్పున అందించడం జరిగిందని పేర్కొన్నారు. యువత క్రీడల్ని స్ఫూర్తిగా తీసుకొని పాల్గొన్నాలన్నారు. యువతలో స్నేహభావం పెరగడం కోసం ఒకరితో ఒకరికి సమన్వయం ఏర్పడడం కోసం నారాయణ క్రికెట్ టోర్నమెంట్ ఒక మార్గమన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు.

# అదే మైనింగ్ డిడి

ప్రభుత్వాలు మారడంతో పరిస్థితులు మారాయి అంతే..!

గతంలో విచ్చలవిడిగా అక్రమ మైనింగ్ చేస్తున్నా కన్నెత్తి చూడలేని స్థితిలో డిడి

ఇప్పుడు అదే అధికారి జరిగిన అక్రమాల పై విచారణ




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 12)**

నెల్లూరు జిల్లాలో చాగణం గ్రామంతో పాటు,సైదాపురం మండలం, ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా జరిగిన అక్రమ మైనింగ్‌పై ఎన్నోసార్లు మైనింగ్ అధికారులకు, రెవిన్యూ అధికారులకు, పోలీసు అధికారులకు, విజిలెన్స్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినా కూడా ఏ రోజు కూడా అక్రమ మైనింగ్‌ను అడ్డుకుందామని కానీ, ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుందామని కానీ, ఆలోచన చేయలేని అధికారులు ప్రజాప్రతినిధులు, ఈ రోజు ప్రభుత్వం మారాక పరిస్థితులు మారాయి, జరిగిపోయిన నష్టాన్ని కొలతలు వేసేందుకు వస్తున్నారు తరలిపోయిన ఖనిజ సంపదను తిరిగి తీసుకు రాగలరా?, భూమి తల్లికి తగిన తగిలిన గాయాలను మాన్పగలరా?..అక్రమార్కులు కొల్లగొట్టిన సంపద తిరిగి తీసుకు రాగలరా? ఆక్రమ మైనింగ్ చేసిన స్మగ్లర్ల చేతిలో ప్రాణాలు కోల్పోయిన ప్రకృతి ఒడిలోని పచ్చని చెట్లను, ప్రాణాలు పోగొట్టుకున్న చిన్న చిన్న మూగ జీవులను, వీరు తిరిగి తీసుకు రాగలరా? దెబ్బతిన్న పర్యావరణ సమతుల్యం సరిచేయగలరా?భూమి తల్లికి పెద్ద పెద్ద యంత్రాల తో గుంతల రూపంలో చేసిన గాయాలు మాన్పగలరా? ప్రకృతికి మానిపోని గుర్తులు తప్ప...ప్రకృతిని పాడుచేసి, హత్య చేసి కోట్ల రూపాయలకు పడగలెత్తిన స్మగ్లర్లు ఏసీ కార్లలో, ఒంటినిండా బంగారం వేసుకుని విలాసాలుగా జీవిస్తూ సహజ సంపదను దోచేశారు. అధికారులు అక్రమ సొమ్మని వెనకేసుకున్నారు. ప్రజా ప్రతినిధులు అవినీతి సొమ్ముతో మునిగి తేలారు. కేవలం ప్రకృతి మూగజీవులు సామాన్య ప్రజలే విలవిలలాడిపోయారు. ఏది ఏమైనా దోషులు ఎవరైనా చేసిన పాపానికి పరిహారం పొందాలి. నేరాలుకు శిక్ష పడాలి.

# ఫెడెక్స్ కొరియర్‌తో జరిగే సైబర్ మోసాల పట్ల జాగ్రత్త

ప్రకాశం జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్







**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 12)**

మీ పేరుతో పంపిన ఫెడెక్స్ కొరియర్‌లో డ్రగ్స్ ఉన్నాయని , సీబీఐ , కస్టమ్స్ , విజిలెన్స్, ఇన్వెస్టిగేషన్ బ్యూరో అని మొదలగు సెంట్రల్ ఏజెన్సీస్ నుంచి కాల్ చేస్తున్నామని చెప్తే భయపడి డబ్బులిచ్చి మోసపోకండని జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ సూచిస్తున్నారు. ఇలా ఏదైనా లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీస్ వారు ఎవరూ లోకల్ పోలీసులను సంప్రదించకుండా మిమ్మల్ని అరెస్ట్ చేయరు, ఇలా ఎవరైనా కాల్ చేసి బెదిరిస్తే లోకల్ పోలీస్‌ని సంప్రదించాలన్నారు. పోలీసు అధికారులు మీకు ఎటువంటి వీడియో కాల్స్ చేయరన్నారు. అలాంటి వీడియో కాల్స్ లిఫ్ట్ చేయకండని సూచించారు. ఇటీవలి కాలంలో ఆన్‌లైన్ మోసాలు బాగా పెరిగిపోయాయి. తాజాగా మరో కొత్త తరహా మోసంతో దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. అదే ఫెడెక్స్ ఫ్రాడ్ కాల్ స్కామ్. సైబర్ మోసగాళ్ళు సమాజంలో పలుకుబడి ఉన్నవారిని, డబ్బున్న వ్యక్తులను టార్గెర్ చేస్తూ, వివిధ మార్గాలలో వారి వివరాలు తెలుసుకొని, వారికి కాల్ చేస్తారు. “ మీ పేరు , అడ్రెస్స్ , ఆధార్ నెంబర్ తో మీరు పంపిన ఫెడెక్స్ పార్సెల్ మేము సీజ్ చేశామని,” అందులో డ్రగ్స్ ఉన్నాయని మాయమాటలు చెప్పి, ముందుగానే సేకరించిన వారి వివరాలన్నీ చెప్పి... వారిని భయపెట్టి, వారిని స్కైప్ లింక్ ద్వారా వీడియో కాల్‌లోకి తీసుకుంటారు. అచ్చం పోలీస్ అధికారుల మాదిరే.. పోలీస్ డిపార్టుమెంటు లోగోస్ కనపడేలా చూపిస్తూ ఇంటరాగేషన్ చేస్తున్నట్లుగా నటిస్తూ, ఆ రూమ్ నుంచి బయటకు రానీయకుండా.. నాన్‌స్టాప్‌గా ప్రశ్నల మీద ప్రశ్నలు అడిగి భయపెడతారు. అలాగే వారికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లను కూడా ఫ్రీజ్ చేస్తామని.. అందుకోసం ఆర్‌బీఐ నుంచి అప్రూవల్ తీసుకొచ్చామని ఫేక్ లెటర్ చూపిస్తారు. ఆలా వారి బ్యాంకు అకౌంట్ ఫ్రీజ్ చేస్తున్నామని చెప్పి, అందులో ఉన్న డబ్బుని పోలీస్ డిపార్టుమెంటు ఖాతాల్లోకి ట్రాన్స్‌ఫర్ చేయాలంటూ..అకౌంట్ వివరాలు చెప్తారు. నేరం చేయలేదని రుజువు అయ్యాక.. ఆ డబ్బును తిరిగి ట్రాన్స్‌ఫర్ చేస్తామని చెప్తారు. ఆ భయంతో తమ ఖాతాలోని డబ్బును సైబర్ మోసగాళ్ల అకౌంట్ లోకి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. ఆ తర్వాత అనుమానం వచ్చి మళ్లీ వారికి కాల్ చేసినా ఫలితం ఉండదన్నారు. అలాంటి మోసాలపై జాగ్రత్త వహించాలని, పోలీసులు కానీ సీబీఐ , కస్టమ్స్ , విజిలెన్స్, ఇన్వెస్టిగేషన్ బ్యూరో అని మొదలగు సెంట్రల్ ఏజెన్సీస్ వారి పేరిట కాల్ చేసి, డ్రగ్స్ సప్లై పేరిట భయపెట్టి, డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయమన్నా లేక బ్యాంకు అకౌంట్ డీటెయిల్స్ , బ్యాంకు కార్డ్స్ డీటెయిల్స్ , ఓటిపి మరియు ఇతర పర్సనల్ వివరాలు అడిగితే ఇవ్వొద్దని జిల్లా ఎస్పీ సూచించారు. సెంట్రల్ లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీస్ వారు ఎవరూ లోకల్ పోలీసులను సంప్రదించకుండా మిమ్మల్ని అరెస్ట్ చేయరన్నారు. అలా మీకు తెలియని వాళ్ళ నుండి వీడియో కాల్స్ వస్తే ఎట్టి పరిస్థుల్లో కాల్ లిఫ్ట్ చేయకండన్నారు. ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.


# శారదా క్రియేషన్స్ స్టోర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

## పాల్గొన్న అతిరథ మహారథ మహిళామణులు











**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 12)**

నెల్లూరు జిల్లా, కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి శుక్రవారం శారద క్రియేషన్స్ స్టోర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. నెల్లూరు నగరంలోని స్థానిక మినీ బైపాస్ రోడ్డు ప్రాంతంలో రాయల్ ఎన్ఫీల్డ్ షోరూమ్ పక్కన నిర్వాహకులు శారద క్రియేషన్స్ స్టోర్‌ను నూతనంగా సింహపురి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారద క్రియేషన్స్ నిర్వాహకులు శారద తన అధునాతన క్రియేషన్స్ తో నూతన ఒరవడిని సృష్టిస్తూ, సింహపురి ఖ్యాతిని దేశం నలుమూలల వ్యాపింపజేసేందుకు ఒక ప్రత్యేక తరహాలో ప్రతి ఒక్కరు మెచ్చదగిన వివిధ రకాల బొమ్మలు, దేవతామూర్తుల కొయ్యతో చేయబడిన బొమ్మలు, వివిధ శుభకార్యాలకు వినియోగించదగిన మెటీరియల్స్‌లను సింహపురి మహిళా లోకానికి అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఆమె సేవలను ప్రశంసించారు. సింహపురి మహిళలతో పాటు వారి కుటుంబ సభ్యులు శారద క్రియేషన్స్ స్టోర్ ను సందర్శించి వారికి అవసరమైన మెటీరియల్స్‌లను కొనుగోలు చేసి ఆదరించాలని కోరారు. తాను తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ గా ఉన్న సమయంలో ఒకానొక దేవాలయంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌లలో ప్రత్యేకంగా ఆకర్షణీయంగా కనబడిన వివిధ బొమ్మలు, హస్తకళ నైపుణ్యంతో చేయబడిన దేవతామూర్తుల విగ్రహాలు ఎంతో అద్భుతం అని అన్నారు. శారద క్రియేషన్స్ ద్వారా సింహపురి ఖ్యాతిని దేశం నలుమూలల వ్యాప్తి నిర్వాహకులు శారద క్రియేషన్స్ హర్షనేమన్నారు. ఈ కార్యక్రమంలో ఈమె వెంట పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి రెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి, మాజీ నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ సతీమణి తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక





**(షణ్ముఖ వెలుగు, మర్రిపాడు, జులై 12)**

నందవరం మోడల్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ తెలియజేశారు. గత సంవత్సరం జరిగిన 10వ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన మనోజ్ నూజివీడు ట్రిపుల్ ఐటీ కి,ముఖేష్ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారు. నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతి ఏడాది ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధిస్తుండడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల పనితీరును పలువురు అభినందిస్తున్నారు.

# పాత పించన్ పథకం అమలుకు చర్యలు తీసుకోవాలి

**2004లో విధుల్లో చేరిన పోలీస్ సిబ్బంది**

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి వినతి**





**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జులై 12)**

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు సుదీర్ఘ కాలం సమాజానికి సేవలు అందించి పదవీ విరమణ చేసే సందర్భంలో వారి శేష జీవితాన్ని కొనసాగించేందుకు ప్రభుత్వం పాత పించన్ విధానాన్ని అమలు చేయాలని 2004 బాచ్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆమేరకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు మేమో నంబర్ 57 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్ద మనసు తో ఆలోచించి పాత పించన్ విధానాన్ని అమలు చేసి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు మంత్రి ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నారు. ఆ మేరకు 2004 బాచ్ ప్రకాశం జిల్లా హెడ్ కానిస్టేబుళ్ళు మంత్రికి వినతి పత్రం అందజేశారు. పోలీసు సిబ్బంది విన్నపాన్ని సానుకూలంగా విన్న మంత్రి ఈ సమస్యని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి తనవాటు కృషి చేస్తానని ఇచ్చిన హామీకి పోలీస్ సిబ్బంది మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com